జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 81 | హైదరాబాద్, జూన్ 06 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ప్రజాస్వామిక ప్రభుత్వాలకు..

# రాజకీయ పార్టీలే పునాదులు

### భారత రాష్ట్ర సమితి అధినేత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు






హైదరాబాద్ : ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలే పునాదులని భారత రాష్ట్ర సమితి అధినేత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు..భావి భారత నిర్మాతలుగా రేపటి యువతను తయారు చేసే దిశగా, దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరమున్నదన్నారు. ఇందుకోసం రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, సైద్ధాంతిక రంగాల్లో భోధన, శిక్షణ అవసరమున్నదని సీఎం కేసీఆర్ అన్నారు. ఈ దిశగా చేపట్టిన చర్యల్లో భాగంగా, సోమవారం నాడు కోకాపేటలో 'భారత్ భవన్' (సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్) కు బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ శంఖుస్థాపన చేశారు.

## కొత్త పార్టీకి...

### కేసీఆర్ వ్యతిరేకశక్తుల పునరేకీకరణ దిశగా అడుగులు

# కోదండ మంత్రాంగం

- కొత్త పార్టీకి కోదండ మంత్రాంగం
- మొన్న ఖమ్మంలో పొంగులేటి సభకు
- నిన్న సూర్యాపేట మీటింగ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు
- టీజేఎస్ ను కలిపేందుకూ వెనుకాడనని కామెంట్స్
- కొత్త పార్టీ ఆవిర్భావానికి జోరుగా సంప్రదింపులు




హైదరాబాద్ : కేసీఆర్ కు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏర్పడబోయే కొత్త పార్టీ కోసం కీలక నేతలతో తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ వ్యతిరేక శక్తులను ఒక్క తాటిమీదకు తెచ్చే బాధ్యతను ఆయన తీసుకున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే ఇటీవల ఖమ్మంలో పొంగులేటి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదంటూ కామెంట్లు చేశారని తెలిసింది. నిన్న సూర్యాపేటలో జరిగిన టీజేఎస్ ప్లీనరీలోనూ ఇదే కామెంట్లు చేశారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని, కొత్తగా ఏర్పడబోయే పార్టీలో టీజేఎస్ ను విలీనం చేస్తామని చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్న వారు.. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల్లోని అసంతృప్తులతో సంప్రదింపులు జరుపుతున్నారు. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు కొత్త పార్టీతో కలిసి వచ్చే రాజకీయ పక్షాలతో పొత్తుల కోసం కోదండరాం చర్చలు జరిపే అవకాశం ఉంది. (మిగతా 2లో..)

## జూన్ 11న యధావిధిగా గ్రూప్-1 ప్రిలిమ్స్..

హైదరాబాద్ : ఈ నెల 11వ తేదీన టీఎన్‌పీఎస్సీ నిర్వహించబోయే గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాకు హైకోర్టు నిరాకరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలన్న పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలు లీకైన నేపథ్యంలో గతేడాది అక్టోబర్ 16వ తేదీన నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసిన సంగతి తెలిసిందే. నాడు గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు మరోసారి ఈ నెల 11వ తేదీన పరీక్ష నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# ఐటీలో మేటి హైదరాబాద్..

### రూ. 1.8 లక్షల కోట్లకు చేరిన ఎగుమతులు: మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : ఐటీ రంగంలో హైదరాబాద్ నగరం దూసుకుపోతోందని, ఈ రంగంలో ఎంతో పురోగతి సాధించామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. టీ హబ్‌లో ఐటీ శాఖ 9వ వార్షిక నివేదికను మంత్రి కేటీఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 2013-14లో హైదరాబాద్‌లో ఐటీ ఉత్పత్తులు రూ. 56 వేలు కోట్లు ఉంటే.. అంచెలంచెలుగా ఎదుగుతూ ఇవాళ ఒక లక్ష 83 వేల కోట్ల ఐటీ ఎగుమతులకు చేరుకున్నామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఐటీ సెక్టార్‌లో 3 లక్షల 20 వేల ఉద్యోగాలు ఉంటే.. ఇప్పుడు 7 లక్షలకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. ఐటీ రంగంలో బెంగళూరుతో పోటీ పడేలా హైదరాబాద్‌ను నిలబెట్టామని చెప్పారు. కరోనా వచ్చాక ఐటీ రంగంపై అనేక అపోహలు వచ్చాయి. ఐటీ రంగంలో కేంద్రం నుంచి సహకారం ఏమీ లేదు. మాట సాయం తప్ప కేంద్రం ఎలాంటి అండదండలు అందించలేదు. యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన ఐటీఐఆర్‌ను కూడా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అయినప్పటికీ నిలదొక్కుకుని ఐటీ రంగాన్ని అగ్రభాగానా నిలబెట్టామని కేటీఆర్ తెలిపారు. (మిగతా 2లో..)

## 'ఉద్యమం.. ఉద్యోగం.. రెండూ చేస్తాం'..

### విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించిన కీలక రెజ్లర్లు..



ఢిల్లీ: రెజ్లర్ల ఉద్యమం కంటిన్యూగా కొనసాగుతుందని.. తప్పుడు ప్రచారం చేయొద్దంటూ రెజ్లర్ సాక్షి మాలిక్ పేర్కొన్నారు. ఉద్యమం నుంచి తాను తప్పుకుంటున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ఓ వైపు నిరసన తెలుపుతూనే ఉద్యోగ విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సాక్షి మాలిక్, పునియా, ఫొగట్ స్పష్టం చేశారు. 5 నెలలుగా కొనసాగుతున్న రెజ్లర్ల ధర్నాకు మద్దతుగా నిలస్తూ ఉద్యమంలో పాల్గొంటున్న సాక్షి మాలిక్.. తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మొదటినుంచి ఆందోళనలో ముందున్న సాక్షి మాలిక్.. గతంలో మెడల్స్ గంగానదిలో వేస్తానంటూ బయలుదేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

(మిగతా 2లో..)

## పైరవీలకు ఛాన్సే లేదు..

### నిజమైన లబ్ధిదారులకే డబుల్ బెడ్రూం ఇండ్లు : మంత్రి హరీశ్‌రావు



మెదక్ : పైరవీలకు అవకాశం లేకుండా నిజమైన లబ్ధిదారులకే డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామంలో నూతనంగా నిర్మించిన 56 డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు గృహపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇల్లు కట్టి చూడు పెళ్లి చూసి చూడు అనే సామెత ఊరికినే రాలేదు. ఎంతో కష్టం ఎంతో ప్రయాసపడితే తప్ప ఇల్లు కట్టలేము. అలాంటిది ఒక రూపాయి ఖర్చు కాకుండా చెమట చుక్క చిందించకుండా మీకు అన్ని సౌకర్యాలతో ఇల్లు కట్టి ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. (మిగతా 2లో..)

Ph: 7660027682

SNEHA MACS Ltd

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

22 YEARS CELEBRATIONS

మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా

5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ

గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం

H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004

Email: snehamacsltd@gmail.com

## దళితుడిని మోసం చేసిన చల్లగుండ లక్ష్మయ్య సత్యవతి లను వెంటనే అఫ్ చేయాలి: ప్రజా సంఘాల డిమాండ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజా పాలన ప్రతినిధి)దళితుడిని మోసం చేసిన చలాగుండ్ల లక్ష్మయ్య, సత్యవతి లను వెంటనే అరెస్ట్ చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ని కలిసిన బాధితుడు,మల్లె నాగేశ్వరావు, మరియు ఎంఐ ఎం పార్టీ, జై బీమ్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీకి వినతి పతన సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రావిపాడు గ్రామానికి చెందిన,పూదోట పీటర్ సుందరావు 80, సెంట్ల భూమిని లక్ష్మయ్య భార్య, సత్యవతి దగ్గర తాకట్టు రిజిస్టర్ చేసినారు, వడ్డీ తో కలిపి నలభై మూడు లక్షలదెబ్బై వేలు అయినా సుందరావు , నాగేశ్వరావు తో విషయం చేపి, నలభై రెండు లక్షలు, లక్ష్మయ్య కు ఇచ్చి మిగతా డబ్బులు రిజిస్టర్ రోజు ఇస్తాం అని ఎగ్రిమెంట్ రాసుకొని తరువాత రిజిస్టర్ కోసం వారు వెళ్తే లక్ష్మయ్య మరియు అతని భార్య సత్యవతి రిజిస్టేషన్ కు రాకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తూ పౌరుష పదాజాలంతో మాట్లాడుతున్న లక్ష్మయ్య మరియు అతని భార్య సత్యవతి ని వెంటనే అరెస్ట్ చేసి నాగేశ్వరావు ను న్యాయం చేయాలనీ నాయకులు డిమాండ్ చేశారు గతంలో లక్ష్మయ్య అనేకమంది ని మోసం చేసాడు అని వివిధ పోలీస్ స్టేషన్ లలో ఇతని పై పిర్యాదు కూడా చేశారు అని బాధితుడు తెలిపారు, ఇతనిపై ఏసీపీ విచారణ జరిపితే ఇతని అక్రమ ఆస్తులు అక్రమ సంపాదన బయటికి వస్తుంది అని నాయకులు పోలీస్ ఉన్నత అధికారులకు విన్నవించారు .ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, జై బీమ్ భారత్ పార్టీ నరసరావుపేట ఇంచార్జి గోదా జాన్ పాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లవరపు బాబు మరియు బాధితుడు తదితరులు పాల్గొన్నారు,,

## విద్యా హక్కు చట్టం పటిష్టం గా అమలు చేయాలి: డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఈరోజు స్పందనలో డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కి వినతి పత్రం విషయం విద్య హక్కు చట్టంకు ఉన్న సెక్షన్లను తుంగలో తొక్కుతున్నారు. సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకునేందుకు ఇలాంటి ప్రవేశ పరీక్ష నిర్వహించకూడదు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఆదోనిలో ప్రవేశ పరీక్ష నిర్వహించి ఆ ఎగ్జామ్ లో మార్కులు తక్కువ వచ్చాయని తల్లిదండ్రులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది సెక్షన్.23 ప్రకారం డీఎడ్, బీఎడ్ చదివిన విద్యార్థులు తో పాటలు చెప్పించాలని, ఆవిధంగా డిగ్రీ ఇంటర్ చదివిన విద్యార్థులతో పాఠాలు చెప్పిస్తున్నరు పరిస్థితి ఆదోనిలో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు చెప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆదోని డివిజన్లో ఉన్నటువంటి విద్య అధికారులు తక్షణమే విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి సెక్షన్లను పాటించకుండా ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డీ స్ ఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున జిల్లా అధ్యక్షులు రాజు నాయకులు హనుమంత్ రెడ్డి శీను తదితరులు పాల్గొన్నారు ..

## ఎంబి హాస్పిటల్ చైర్మన్ కె విష్ణు ప్రసాద్ జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 5 :ఎంబి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కె విష్ణు ప్రసాద్ గారి జన్మదిన సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది వారు ఆరిలోవ హెల్త్ సిటీ లో గల చత్రపతి శివాజీ వాలంటరీ బ్లడ్ సెంటర్ సాకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు దీనికి గాను ఎంబి హాస్పిటల్ సిబ్బంది ముందుకు వచ్చి స్వచ్ఛందంగా 20 మంది రక్తదానం చేశారని నా జన్మదిన పురస్కరించుకొని ఇటువంటి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సకాలంలో రక్త అందించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించిన హాస్పిటల్స్ సిబ్బంది వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ చత్రపతి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి మాట్లాడుతూ ఎండాకాలం వచ్చిందంటే రక్త కొరత చాలా ఎక్కువగా ఉంటుంది ఇటువంటి సమయంలో పుట్టినరోజులు పురస్కరించుకొని రక్తం అందిస్తున్న ప్రతి ఒక్క రక్తదాతకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# రాజకీయ పార్టీలే పునాదులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ " దేశ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుంటూ పనిచేసే సమర్థవంతమైన నాయకత్వం వర్తమాన భారతానికి అవసరమున్నది. సమాజాభివృద్ధికి దోహదం చేసే దిశగా నాయకత్వాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత మనమీద వున్నది. ఈ దిశగా ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుభవజ్ఞులైన గొప్ప గొప్ప మేధావులను, నోబుల్ లారేట్లను కూడా పిలిచి నాయకత్వ శిక్షణనిప్పిస్తాం.

ప్రజలకు సుపరిపాలన నందించే నాయకత్వాన్ని తీర్చిదిద్దుతాం. తద్వారా భారత ప్రజాస్వామిక సౌధాన్ని మరింత పటిష్టం చేసే కృషి చేస్తాం. అందులో భాగంగానే ' పొలిటికల్ ఎక్సలెన్స్ అండ్ హెచ్ ఆర్ డీ' కేంద్రాన్ని తీర్చిదిద్దాలనే నిర్ణయం తీసుకున్నాం." అని సిఎం కేసీఆర్ తెలిపారు. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో శిక్షణనిచ్చేందుకు దేశం నలు మూలలనుంచి అనుభవజ్ఞులైన రాజనీతి శాస్త్రజ్ఞులు, ఆర్థిక వేత్తలు సామాజిక వేత్తలు సమాజాభివృద్ధికి దోహదం చేసే రచయితలు ప్రొఫెసర్లు విశ్రాంత అధికారులు తదితరులను ఆహ్వానించనున్నట్టు సిఎం తెలిపారు. దేశం నలుమూలలనుంచి వచ్చే సామాజిక కార్యకర్తలకు రాజకీయ వేత్తలకు నాయకులకు భారత్ భవన్ లో సమగ్రమైన సమస్త సమాచారం లభ్యమౌతుందని సిఎం అన్నారు. ఇక్కడికి శిక్షణ కోసం వచ్చే వారికోసం, శిక్షణ పొందే వారి కోసం వసతులను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. శిక్షణకు అనుగుణంగా.. తరగతి గదులు, ప్రొజెక్టర్ తో కూడిన మినిహాల్స్, విశాలమైన సమావేశ మందిరాలు, అత్యాధునిక సాంకేతికత కలిగిన డిజిటల్ లైబ్రరీలు, వసతికోసం లగ్జరీ గదులు నిర్మితమౌతాయని సిఎం అన్నారు. దేశ విదేశాల వార్తా పత్రికలు అందుబాటులో వుంటాయని తెలిపారు.

ప్రపంచ రాజకీయ సామాజిక తాత్విక రంగాలకు చెందిన ప్రపంచ మేధావుల రచనలు, గ్రంథాలు అందుబాటులో వుంటాయన్నారు. స్థానిక, దేశీయ, అంతర్జాతీయ మీడియా ఛానల్లు సమాచార కేంద్రాలుండే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో చోటు చేసుకునే పురోగతిని పరిశీలించే వేదికలను అందుబాటులోకి తెస్తామన్నారు. వార్తలు కథనాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ విశ్లేషించి, క్రోడీకరించే వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నామని అధినేత తెలిపారు. ప్రజలను నిత్యం ప్రభావితం చేస్తున్న సామాజిక మాధ్యమాల పట్ల అవగాహన కోసం ప్రత్యేక శిక్షణాతరగతులుంటాయని అన్నారు. మీడియా రంగంలో రోజు రోజుకూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికను అందిపుచ్చుకునే దిశగా సీనియర్ టెక్నికల్ బృందాలు కూడా పనిచేస్తాయని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి రంగాల అధ్యయనం దిశగా, శిక్షణ సమాచారం అందుబాటులో వుంటుందన్నారు. భారత్ భవన్ కు కేటాయించిన స్థలంలోని కొంతమేరకే భవన నిర్మాణం చేపడుతామని, మిగిలిన స్థలమంతా పచ్చదనంతో నింపుతామన్నారు. నాయకత్వ శిక్షణ కోసం ఇక్కడకు వచ్చే వారికి విశాల ప్రాంతంలో ఆహ్లాదకరవాతావరణం లో శిక్షణ బోధన అందుతుందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ నిర్మాణ స్థలమంతా కలియ తిరిగారు. నాలుగు మూలలా సరిహద్దుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణం గురించి చర్చించారు. భవన నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన చర్యలగురించి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజకు, అధికారులకు సిఎం పలు సూచనలు చేసారు

# కోదండ మంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజల గొంతుకగా ఏర్పాటయ్యే ఈ పార్టీ కోసం రహస్య భేటీలు కూడా జరుగుతున్నాయి. వివాద రహితుడిగా పేరున్న ప్రొఫెసర్ కోదండరాం సంప్రదింపుల కోసం రంగంలోకి దిగినట్టు సమాచారం.ఆత్మీయ సమ్మేళనాలు, రౌండ్ టేబుల్ సమావేశాలకు ఆయన హాజరవుతున్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను, ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును వివరిస్తున్నారు. మార్పు అవసరమనే విషయాన్ని నొక్కి చెబుతున్నారు. ప్రత్యామ్నాయ వేదిక అవసరాన్ని వివరిస్తున్నారు. బలమైన నాయకత్వం అవసరమని, కొత్త పార్టీ తెలంగాణ ప్రజల గొంతుకగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని చెబుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కార్యాచరణకు ప్రణాళికలు రెడీ చేస్తున్నట్టు తెలిసింది.

**నాయకత్వం వహించేదెవరు..?**

కొత్త పార్టీకి నాయకత్వం ఎవరు వహించినా.. సరే కేసీఆర్ ప్రభుత్వం గద్దె దించే కార్యాచరణతో ముందుకు సాగనుంది. కొత్తగా ఏర్పాటయ్యే పార్టీకి ఎవరు సారథ్య బాధ్యతలు వహిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. నిన్న సూర్యాపేటలో జరిగిన టీజేఎస్ మూడో ప్లీనరీ సమావేశాల్లో కోదండరాం చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలాన్ని చేకూర్చుతున్నాయి. బీఆర్ఎస్ నిరంకుశ పాలనను అంతమొందించేందుకు ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షమీద పార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దాని తర్వాతే ఎన్నికలైనా.. పదవులైనా అని పేర్కొన్నారు. టీజేఎస్ ఏర్పాటు చేసిన కోదండరాం తెలంగాణ పాలిటిక్స్ లో ప్రభావం చూపలేకపోయారు. నామమాత్రపు పోటీ మాత్రమే ఇచ్చారు. విషయాన్ని గ్రహించిన ఆయన ఈసారి ముందస్తుగానే కలిసి వచ్చే శక్తులతో సంప్రదింపులు జరుపుతున్నారని సమాచారం. కొత్తగా ఏర్పడబోయే పార్టీకి ఎవరు నాయకత్వం వహిస్తారు.. చరిష్మాతోపాటు అంగబలం, అర్థబలం ఉన్న నాయకుడెవరు..? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 'ఉద్యమం.. ఉద్యోగం.. రెండూ చేస్తాం'..

(మొదటి పేజీ తరువాయి)

అయితే, శనివారం రాత్రి రెజ్లర్లు భజరంగ్ పునియా, సాక్షి మాలిక్, సంగీతా ఫొగాట్, సత్యవర్త్ కడియన్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. అనంతరం, సాక్షి పోరాటాన్ని విరమించుకుంటున్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో సాక్షి మాలిక్ ట్వీట్ చేసి.. తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. "న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో మేమేమీ వెనక్కు తగ్గలేదు.. ఉద్యమంతోపాటు రైల్వేలో నా బాధ్యతను నిర్వర్తిస్తున్నాను. న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. దయచేసి తప్పుడు వార్తలను ప్రచారం చేయొద్దు" అంటూ రెజ్లర్ సాక్షి మాలిక్ ట్వీట్ చేశారు. కాగా.. సాక్షి మాలిక్ నార్తెన్ రైల్వేస్‌లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం చేస్తున్నారు.రెజ్లర్లు భజరంగ్ పునియా, సాక్షి మాలిక్, సంగీతా ఫొగాట్, సత్యవర్త్ కడియన్ తో భేటీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టం అందరికీ సమానమే అని, చట్టం తన పని తాను చేస్తుందని అమిత్ షా రెజ్లర్లకు భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే సాక్షి మాలిక్, వినేష్ ఫొగట్, బజరంగ్ పునియా ఉద్యోగ విధుల్లో చేరుతామని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. గత అయిదు నెలలుగా ఉద్యమం రెజ్లర్లు.. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయనిదే తాము ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు. ఇటీవల నూతన పార్లమెంట్‌కు మార్చ్ చేపట్టిన రెజ్లర్లను పోలీసులు అడ్డుకుని, అరెస్టు చేశారు. వారిలో సాక్షి మాలిక్ సహా వినేశ్ ఫొగాట్, భజరంగ్ పునియా, విజయేందర్ ఉన్నారు.

# ఐటీలో మేటి హైదరాబాద్..

(మొదటి పేజీ తరువాయి)



**బెల్లంపల్లిలో వాషింగ్టన్ సంస్థలు పెట్టుబడులు**

ఐటీ రంగం దూసుకెళ్లేందుకు మా టీమ్ బాగా పని చేస్తోందని కేటీఆర్ ప్రశంసించారు. వాషింగ్టన్‌లో అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యాను. బెల్లంపల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు రెండు వాషింగ్టన్ సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. అనేక అమెరికా కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయని కేటీఆర్ తెలిపారు. అమెరికాకు చెందిన క్వాల్‌కామ్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. గూగుల్ కూడా హైదరాబాద్‌లో అతిపెద్ద కేంద్రం నిర్మిస్తోంది. భారత్ కంపెనీ ఎల్‌టీఐ మైండ్ ట్రీ కంపెనీ వరంగల్‌లో పెట్టుబడులు పెడుతోంది. గ్రిడ్ డైనమిక్స్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. సైబర్ నేరాలు అరికట్టేందుకు సైబర్ క్రైమ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెస్తున్నాం అని కేటీఆర్ వివరించారు.

**హైదరాబాద్‌కు జర్మనీ కంపెనీ బాష్**

హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు జర్మనీ కంపెనీ బాష్ ముందుకొచ్చిందని కేటీఆర్ తెలిపారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ హైదరాబాద్‌కు వస్తోంది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ కేంద్రం ఈ ఏడాది వస్తుంది. మరో రెండేళ్లలో డజోన్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ వస్తోంది. అమెరికాకు చెందిన వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ హైదరాబాద్‌లో ఐడీసీ నిర్మిస్తోంది. అమెరికాకు చెందిన జాప్‌కామ్ సెంటర్ కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. టెక్నిప్ ఎఫ్ఎంసీ కంపెనీ సెంటర్ కూడా వస్తోందన్నారు కేటీఆర్.

**త్వరలోనే ఈ మొబిలిటీ వీక్..**

వరంగల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, సిద్దిపేట, సిరిసిల్ల వంటి పట్టణాలకు కొత్త సంస్థలు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్‌కు టెక్ మహీంద్రా, జెన్‌ప్యాక్ వంటి సంస్థలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లోనూ కొన్ని సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. నల్లగొండ వంటి టైర్ 2 పట్టణాలకు పరిశ్రమలు వస్తున్నాయి. ఫాక్స్‌కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. త్వరలోనే ఈ మొబిలిటీ వీక్ నిర్వహించబోతున్నాం. టీ వర్క్స్ సంస్థకు ఇటీవలే కేంద్రం అవార్డు ఇచ్చింది. టీ వర్క్స్ స్ఫూర్తితో మహారాష్ట్ర ఎం వర్క్స్ ఏర్పాటు చేయబోతుంది అని కేటీఆర్ తెలిపారు.

# పైరవీలకు ఛాన్సే లేదు..

(మొదటి పేజీ తరువాయి)



పైరవీకారుల పని లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందేలాగా కలెక్టర్ చేతనే ఇళ్ల మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఈ నెలాఖరు లోగా ఇంటి జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టుకొనేందుకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.. బోరు బావుల వద్ద మీటర్లు పెట్టేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణపై ఒత్తిడి తెచ్చింది. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మీటర్ పెట్టేది లేదని తేల్చి చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. బావుల వద్ద మీటర్లు పెట్టనందుకు రూ. 30 వేల కోట్లను కేంద్రం ఆపిందని హరీశ్‌రావు గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో నీళ్లు, కరెంట్ కష్టాలు ఉండేవని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు సాగు, తాగు నీరు, కరెంట్ కష్టాలు లేవు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నీళ్లకు, కరెంట్‌కు కష్టాలు మొదలవుతాయన్నారు. రైతులను ప్రేమించే నాయకుడు కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. కరోనా వచ్చినా, పెద్ద నోట్ల రద్దు కష్టమొచ్చినా రైతులకు కష్టం లేకుండా చూసుకున్నాడు మన కేసీఆర్ అని పేర్కొన్నారు.మెదక్ నియోజకవర్గంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాము. ఆరోగ్య సమస్యలు వస్తే హైదరాబాద్‌కు వెళ్లే అవసరం లేకుండా మీ వద్దకే వైద్య సేవలు తెచ్చాం అని హరీశ్‌రావు తెలిపారు. ఈనెల 14 తేదీన న్యూట్రిషన్ కిట్ కార్యక్రమం ప్రారంభించబోతున్నాం. గర్భిణీల ఆరోగ్యం కోసం న్యూట్రిషన్ కిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## అనుశ్రీ, అఖిల్ శ్రీ లను ఆశీర్వదించిన సర్పంచ్ మమత..



తల్లాడ, జూన్ 5 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల నరసింహారావు, అరుణ దంపతుల కుమార్తె అనుశ్రీ ఓణీల అలంకరణ వేడుక, అఖిల్ శ్రీ పంచకట్టు వేడుక సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు హాయిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు పొన్నం కృష్ణయ్య, ఎల్లంకి వెంకటయ్య, వార్డు మెంబర్ గొడ్ల కాటయ్య, ముఠామేస్త్రి గోడ్ల కిసింది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంపకం ద్వారానే జీవకోటి మనుగడ..: జనశిక్షణ డైరెక్టర్ రాధాకృష్ణ..



తల్లాడ(ఖమ్మం), జూన్ 5 (ప్రజాపాలన న్యూస్): మానవాళి మనుగడతో పాటు జీవకోటికి మొక్కలు పెంపకం ద్వారానే సాధ్యమవుతుందని జన శిక్షణ సంస్థ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ సూచించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనశిక్షణ సంస్థన్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ చేయిచేయి కలుపుదాం..ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..హరిత తెలంగాణను ఆవిష్కరించుదమన్నారు. జీ.20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమం లో ఎదులాపురం,కోయచలక, చిన్నకోరుకొండ గ్రామాలలో జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో డైరెక్టర్ పాల్గొని లబ్ధిదారులతో ప్లాంటేషన్ డ్రైవ్,పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అప్రమత్వంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చుచుకోవాలి.విధిగా చెట్లను నాటాలి, పరిరక్షించుకోవాలన్నారు. హరిత తెలంగాణ దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సుబ్బలక్ష్మి, రాజమణి, రజియా జాస్మిన్, కవిత, నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: కార్పొరేటర్ రాజేశ్వరి అంజిరెడ్డి



వేడిపల్లి, జూన్5 (ప్రజాపాలన ప్రతినిధి) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు కార్పొరేటర్ డివిజన్లోని శంకర్ నగర్లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేసి లబ్ధిదారులు పేర్లను నమోదు చేశారు. ఈ పథకం ద్వారా రూ 5 లక్షల ఉచిత బీమా వర్తిస్తుందని, సుమారు1400 రకాల రోగాలకు సంబంధించి వైద్య సదుపాయాలు ఉచితంగా లభిస్తాయని కార్పొరేటర్ తెలిపారు. నమోదు చేసుకున్న వారికి పోస్టులో కార్డు జారీ చేయబడుతుందని పేద,మధ్యతరగతి ప్రజలు భాగస్వాములుగా చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్5 (ప్రజాపాలన ప్రతినిధి):హబ్సిగూడ డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ రాంరెడ్డి నగర్లో నెలకొన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొమురయ్య, కురుమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, ఆకుల ప్రభాకర్,డాక్టర్ చారి, కొంగల శ్రీధర్, నంది కంటి శివ, పుట్ట కృష్ణ, డి. జే. సాయి, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల వృత్తి దోపిడిని ఆపాలి...

**పిట్టల రవీందర్ ను తొలగించే వరకు పోరాటం ఆగదు...**
**ఈ నెల 8 న గంగమ్మ గుడి వద్ద పూజతో నిరసన తెలుపుదాం...**
**తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘము...**




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):గంగ పుత్రుల వృత్తి దోపిడీ జరుగుతుందని దీనికి నిరసనగా ఈ నెల 8 వ తేదీన హుస్సేన్ సాగర్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద గంగమ్మ గుడి వద్ద పూజ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు అందరు హాజరుకావాలని పిలుపునిచ్చారు తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘము అధ్యక్షుడు గడప శ్రీహరి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ డి లో ఉన్న వారిని బీసీ ఎ లో చేర్పించే ప్రయత్నాలు చేస్తున్నారని అందుకు తాము వ్యతిరేకం అని అన్నారు. ఓటు బ్యాంక్ దృష్టిలో పెట్టుకుని తమకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం తమకు కల్పించిన హక్కు కులవృత్తి ని దోపిడీ చేయడం తగదన్నారు. మాకు న్యాయం జరగక పోతే రానున్న ఎన్నికలలో మాకు అన్యాయం చేస్తున్న వారికి బుద్ధి చెపుతామన్నారు. కులవృత్తి దోపిడీ ఇంకెక్కడా తాము చూడలేదన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,వ్యాపారం వేరు కులవృత్తి వేరని, తాము కులవృత్తి దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిట్టల రవీందర్ ను తొలగించే వరకు తమ పోరాటం ఆపమని అన్నారు. గంగపుత్రులు సంఖ్యాపరంగా తక్కువ మంది ఉన్నారని చెపుతున్నారని, తక్కువ జనాభా ఉన్న వెలమ కులస్తులకు ముఖ్యమంత్రి పదవి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. మత్స్య శాఖ ద్వారా అత్యధిక ఆదాయం ప్రభుత్వం పొందుతుందని, ఆ ఆదాయాన్ని అక్రమంగా పొందేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని అన్నారు. బీసీ ఎ లో ఉన్న అన్ని కులాలను ఏకతాటి పైకి తెచ్చి పోరాటం చేస్తామన్నారు. గంగ పుత్రుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని,దశాబ్ది ఉత్సవాలలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయాలని గంగపుత్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి,నగర అధ్యక్షుడు చాట్ల సదానంద్,శరణార్థి చంద్ర ప్రకాష్.మల్లేష్, పిల్లి శంకర్,ముఠా దశరథ్, సంగీత,ఆకుల మోహన్ దాస్,పంపరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మధుర ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు





వేడిపల్లి, జూన్5 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్లో ఉప్పల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని గర్భిణి మహిళలకు వారి ఇంటి పెద్దన్నగా చీరలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయటం మాకు చాలా సంతోషంగా ఉందని, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు ఎటువంటి సహాయ సహకారాలు వారికి కావాలన్నా,ఉచితంగా మందులు, ఇతరత్రా పరీక్షలకు అయ్యే ఖర్చు మా ఈ మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎల్లవేళలా తోడుంటామని రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సమయంలో గర్భిణిలు మాంచి పోషకాహారం తీసుకోవాలని మధుర చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాగిడి లక్ష్మారెడ్డి సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డిహెచ్ఎంఓ నారాయణరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లతా, సూపర్వైజర్ భోగ ప్రకాష్ మరియు ఆశ వర్కర్లకు రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణి మహిళలు మాట్లడుతూ మధుర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాగిడి లక్ష్మారెడ్డి మా పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపలకల నరసింహారెడ్డి, చిలకానగర్ మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్,కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు నీరజ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాయిబాబా, రమా రెడ్డి, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, శ్రావణ్ కుమార్, రాహుల్ గౌడ్, ఆమీర్, పవన్, అరవింద్, మరియు మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నిడమనూరి అప్పారావు దశ,దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం చిలుకూరు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనురి వంశీకృష్ణ తండ్రి గ్రామ సర్పంచ్ నిడమనూరి సంధ్యారాణి మామగారు నిడమనూరి అప్పారావు దశ,దిన ఖర్మలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరంశెట్టి కిషోర్లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తాలి మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితుమాటి నవీన్ రెడ్డిలి సర్పంచ్ లిపులిబండ్ల చిట్టిబాబులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి కిసాన్ సెల్ అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి కాంగ్రెస్ నాయకులు లికర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, మువ్వా వెంకయ్య బాబు, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, కోట డేవిడ్, బోడెపుడి గోపి, కోట నాగరాజు, బోల్లెద్దు రాజేంద్ర, జమీల్ పాషాలి మొదలగువారు నివాళులు అర్పించారు.

## భరత్ విద్యా సంస్థలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



మధిర జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, రమ్య రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల పూలు,పండ్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి, నాగరాజు,అజీమ్,గణేష్,విజయ భాస్కర్,శిల్ప, త్రివేణి,పద్మ,గాయత్రి, ప్రశాంతి,లావణ్య,సీత,స్నేహిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లమీద పొంచి ఉన్న ప్రమాదాలు... చోద్యం చూస్తున్న అధికారులు, అధికారపార్టీ నాయకులు





మధిర, జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని గ్రామాలకు వెళ్లే రోడ్లమీద పొంచి ఉన్న ప్రమాదాలు... పట్టించుకోని అధికారులు , అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు గత సంవత్సరం నుండి మాటూరు క్రాస్ రోడ్ నుండి మర్లపాడు గ్రామం వరకు రహదారిపై మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తీసిన గుంటలు పెద్ద గా ఉండి రాత్రిపూట కనవడకుండా ఉన్నాయి.. నాగవరప్పాడు గ్రామం వద్ద ఎన్ఎస్పీ కాలవ దగ్గర మర్లపాడు గ్రామానికి చెందిన వ్యక్తి టూ వీలర్ పై వస్తుండగా గుంతలో పడి కాలు విరగడం జరిగింది.. గత జనరల్ బాడీ మీటింగ్ లో ఎన్నోసార్లు గుంతల గురించి సైదల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి ప్రస్తావించగా ఆర్ అండ్ బి వాళ్ళు మాకు సంబంధం లేదని, మిషన్ భగీరథ వాళ్ళు మాకు సంబంధం లేదని, మండల అధికార పార్టీ నాయకులను అడగగా ఏమీ తెలియనట్టుగా అసలు గుంటలే లేవన్నట్టుగా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండటం హాస్యాస్పదంగా ఉంది.. ఇకనైనా వాస్తవాలు గమనించి రోడ్లమీదకు వచ్చి అధికారులు రహదారి పై గుంటలు పూడ్చి ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడాలని కోరుచున్నాము. .



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 06, జూన్ 2023

# దేశానికి కామ్రేడ్స్ కావాలి

ఇది కేవలం మల్ల యోధల పోరాటం మాత్రమే కాదు. ప్రజాస్వామ్యానికి, ధనస్వామ్యానికి జరుగుతున్న పోరాటం. ఈ పోరాటానికి... స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారి ముందు రొమ్ము విరుచుకుని నిలబడిన కామ్రేడ్లు కావాలి. ఎన్.ఆర్.సి లాంటి కుట్ర పూరితమైన పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన కామ్రేడ్లు కావాలి. రైతు ఉద్యమంలో దేశ ప్రధాని మెడలు వంచిన కామ్రేడ్లు కావాలి. ఇటువంటి కామ్రేడ్స్ లేకుండా ప్రపంచంలో ఏ హక్కూ సాధించలేదు. అందుకే .. రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ, మహిళలను లైంగిక వస్తువుగా చూసే నీచులకు బుద్ధి చెప్పే వరకు...ఈ పోరాటం సాగాలి. "నీ హక్కు కోసం నువ్వు పోరాడాలి. దాన్ని నువ్వు ధైర్యంగా అడగాలి. దానికోసం ఏ కష్టాన్నైనా ఎదిరించాలి. దాన్ని సాధించడం కోసం నువ్వు చేసే ప్రయాణంలో నీకు తోడొచ్చే వాడే కామ్రేడ్!" అంటూ 'డియర్ కామ్రేడ్' సినిమాలో హీరో తాతయ్య వివరిస్తారు. ఈ సినిమాలో హీరోయిన్ ఒక క్రికెట్ క్రీడాకారిణి. క్రికెట్ బోర్డుకు చెందిన అధికారి తనను లైంగికంగా వేధిస్తున్నప్పుడు ప్రతిఘటించిన ఆమెను, ఆమె స్నేహితురాలిని అకాడమీ నుండి బయటకు వెళ్లేలా చేస్తాడు. తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్‌కు దూరమై, ఇంత చేసిన అతన్ని ఏమీ అనలేక, బయటకు తెలిస్తే తమ పరువు పోతుందనుకునే తల్లిదండ్రుల నీడన ఉన్న ఆమె డిప్రెషన్ లోకి వెళుతుంది. తనని అవమానించిన, మానసికంగా హింసించిన, తన భవిష్యత్తునే కాలదన్న చూసిన వాడి నిజస్వరూపం బయటపెట్టిన తర్వాతే ఆమె డిప్రెషన్ నుంచి నిజంగా బయటకు వస్తుంది. దీనికి తన వెంట ఉండి నిలబడినవాడే సినిమాలో హీరో, కామ్రేడ్. ఇలాంటి పోలిక ఉన్న కథే నేడు దేశ రాజధానిలో నిజ జీవితంలో జరుగుతున్నది. దేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని, అవార్డులను తెచ్చిన మహిళా రెజ్లర్లను...'భారత కుస్తీ సమాఖ్య' (డబ్ల్యు.ఎఫ్.ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎం.పి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపణ చేశారు. వేధింపులు చేసిన వారిపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం, దానికోసం నెలల తరబడి రోడ్లపై నిరసన తెలపాల్సి రావటం, స్వయంగా ప్రధానితో చెప్పినా పట్టించుకోకపోవడం, బాధితులను బెదిరింపులకు గురిచేయడం, సుప్రీంకోర్టు అక్షింతలు వేసిన తర్వాత గానీ నామమాత్రంగా కేసు నమోదు చేయడం, దీనిపై వేసిన కమిటీ పారదర్శకత లేని విచారణ జరిపి నిందితునికి క్లీన్ చిట్ ఇచ్చేయడం అన్నది మహిళల ప్రాథమిక హక్కులను కాలరాయడం కన్నా మించినదని ఇట్టే అర్థమైపోతుంది. అధికారంలో ఉన్న మహిళా రాజకీయ ప్రతినిధులు కళ్లకు గంతలు కట్టుకున్నట్లు నటించడం, కనీసం స్పందించకుండా పరుగులు తీయడం (కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి), క్రీడారంగం లోనే ఉన్న మహిళలు సైతం నిరసన తెలుపుతున్న వారిని తప్పు పట్టడం ఇంకా తుప్పు పట్టి ఉన్న వ్యవస్థను ప్రతిబింబింపజేస్తుంది.

నిర్భయ ఘోరం జరిగినప్పుడు ఆ సమయంలో ఆమె ఎందుకు బయటకు వెళ్లాలి అనీ, బన్వారీ దేవి (రాజస్థాన్) కేసులో ఎవరికో బాల్య వివాహం చేస్తుంటే ఆమెకేంటని, రెజ్లర్ల విషయంలో అసలు ఆడపిల్లలకు ఇలాంటి ఆటలు ఎందుకని మాట్లాడే వ్యవస్థను పాలకులు ఇంకా ఇంకా కొనసాగించాలనే ఈ రోజు పాలక పార్టీకి చెందిన ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తప్పు చేశాడని తెలిసి కూడా వెనకేసుకొస్తోంది. బన్వారీ దేవి కేసులో మొట్టమొదటిసారిగా...పని ప్రదేశంలో మహిళల భద్రత అనేది వారి ప్రాథమిక హక్కు అని పేర్కొంటూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఇచ్చింది. ఆర్టికల్ 14, 15, 19, 21 ప్రకారం లైంగికంగా వేధించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అవుతుంది. కానీ రాజ్యాంగ హక్కు కాదు కదా కనీసం నైతిక విలువలు కానీ మానవీయ కోణం కూడా లేని దృశ్యాలు దేశంలో చోటు చేసుకుంటున్నాయి. కొందరు బలైన తర్వాతే చట్టాలు వచ్చాయి కానీ ఈ చట్టాల అమలు కోసం మరలా పోరాటం చేయవలసి వస్తున్నది. ఈ పోరాటంలో అనేకమంది తమ జీవితాలను పణంగా పెట్టాల్సి వస్తోంది. గుజరాత్ అల్లర్లలో బిల్కిస్ బానో కేసులో ఆమె సంవత్సరాల తరబడి పోరాడిన తర్వాత దోషులకు శిక్ష పడింది. అయితే ఆ తర్వాత సంస్కారవంతులనే సర్టిఫికెట్‌తో అంత ఘోరం చేసినవారు బయటకు రావడం...హారతులు ఇవ్వడం చూశాం. సినిమాలో చివరకు కథ సుఖాంతం అవుతుంది. కానీ నిజ జీవితములో ఇది నిజంగా సాధ్యమా? ఆ అధికారి వెనుక ఒక రాజకీయ పార్టీ ఉంటే? ఆ అధికారి వెనుక ధనస్వామ్యం ఉంటే? అధికారి వెనుక ఏకంగా అధికార పార్టీ అండదండ ఉంటే...బాధితురాలికీ, ఆమె కుటుంబానికీ పాట్లు తప్పవని ఉత్తరప్రదేశ్ లోని ఉన్నావో దారుణ అత్యాచార ఉదంతం తెలియచేస్తోంది. ఇటువంటి అనేక ఇబ్బందులను ఢిల్లీలో రెజ్లర్లు పడుతున్నారు. అయినా కానీ వారి పోరాట స్ఫూర్తి తగ్గలేదు. మే 28న ఒకపక్క పార్లమెంటు భవన ప్రారంభోత్సవం జరుగుతుంటే మరో పక్క పోలీస్ రాజ్యం యథేచ్ఛగా సాగిపోయింది. నూతన పార్లమెంటు భవనానికి మార్చ్‌గా వెళుతున్న రెజ్లర్లపై పోలీసులు పైశాచికంగా దాడి చేశారు. నడిరోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి పోలీస్ వాహనంలో ఎత్తిపడేశారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారు. సోషల్ మీడియాలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రెజ్లర్లకు వ్యతిరేకంగా బిజెపి/ఆర్ఎస్ఎస్ నెట్‌వర్క్ విష ప్రచారం సాగించింది. దీంతో తాము గెలిచిన పతాకాలను గంగలో కలిపేందుకు సిద్ధమయ్యారు రెజ్లర్లు. దేశవ్యాప్తంగా రైతు, వ్యావసాయ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల మద్దతును రెజ్లర్లు కూడగట్టుకోవడంతో ఈ పోరాటం ప్రజా పోరాటంగా రూపాంతరం చెందింది. ఇది కేవలం మల్ల యోధల పోరాటం మాత్రమే కాదు. ప్రజాస్వామ్యానికి, ధనస్వామ్యానికి జరుగుతున్న పోరాటం. ఈ పోరాటానికి... స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారి ముందు రొమ్ము విరుచుకుని నిలబడిన కామ్రేడ్లు కావాలి. ఎన్.ఆర్.సి లాంటి కుట్ర పూరితమైన పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన కామ్రేడ్లు కావాలి. రైతు ఉద్యమంలో దేశ ప్రధాని మెడలు వంచిన కామ్రేడ్లు కావాలి. ఇటువంటి కామ్రేడ్స్ లేకుండా ప్రపంచంలో ఏ హక్కూ సాధించలేదు. అందుకే రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ, మహిళలను లైంగిక వస్తువుగా చూసే నీచులకు బుద్ధి చెప్పే వరకు ఈ పోరాటం సాగాలి.

# సుప్రీంకోర్ట్, హైకోర్టు తీర్పులను అనుసరించి ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లో రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే..: సమతా సైనిక్ దళ్

షెడ్యూల్ కులాలు, తెగల ఉద్యోగస్తులకు నామమాత్రపు ప్రాతినిధ్యం లేకపోవటం వలన ప్రమోషన్లో రిజర్వేషన్స్ కల్పించాలని ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇచ్చినాయి. వాటిని ఉద్దేశపూర్వకంగానే కోర్టులు నిరాకరించినాయి. అందువలన భారత రాజ్యాంగంలో అనేక పర్యాయాలు చట్ట సవరణలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. చివరకు దేశవ్యాప్తంగా షెడ్యూల్ కులాల, తెగల ఉద్యోగస్తులు అనేక పర్యాయాలు అవిశ్రాంతంగా అనేక కష్టాలకు, వ్యయ ప్రయాసలకుగురై, అనేక అవమానాలను ఎదుర్కొని, కోర్టులను ఆశ్రయించి వివిధ న్యాయస్థానాల్లో విజయం సాధించడం జరిగింది. గౌరవ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను అనుసరించి ప్రభుత్వాలు ఆ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత 100కు 100% ప్రభుత్వాలదే. వివిధ శాఖలలోని జనరల్ కేటగిరి ఉద్యోగస్తులు నిరంతరం రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన ఉత్తర్వులను తృణీకరిస్తూ ఇప్పటికి కూడా ప్రమోషన్లో రిజర్వేషన్స్ ను అమలు చేయడం లేదు వారిపైన ప్రభుత్వమే సుమోటోగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టవలసిన అవసరత ఎంతైనా ఉంది.

1.భారత రాజ్యాంగం ఆర్టికల్ 16 (4.%ూ%) ప్రకారం చేసిన సవరణను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 5 తేదీ: 14-2-2003 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లోని ఎస్సీ ఎస్టీలకు పదోన్నతుల్లో తేదీ: 14-02-2003 నుండి రిజర్వేషన్ అమలు చేసినది. సదరు జీవో ప్రకారంగా అనేక ప్రభుత్వ విభాగాలలో ప్రమోషన్లో ఎస్సీ ఎస్టీలకు 15%,6% రిజర్వేషన్లు అమలుపరిచినారు.

2.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాన్సెక్వెన్షియల్ సీనియారిటీకి సంబంధించి కూడా జీవో నెంబర్: 26 ఇచ్చి ఉన్నది. కొందరు జనరల్ కేటగిరి ఉద్యోగులు క్యాచప్ రూల్ పాటించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు కేసు వేసి ఉన్నారు. కాన్సెక్వెన్షియల్ సీనియార్టీకి సంబంధించి ఎటువంటి రూలు గవర్నమెంట్ పాస్ అయినప్పుడు మాత్రమే వర్తిస్తుందని కోర్టు కొన్ని కేసుల్లో చెప్పి ఉన్నది. కానీ ఆంధ్రప్రదేశ్లోని కాన్సెక్వెన్షియల్ సీనియార్టీ జీవో నెంబర్ 26 ద్వారా ఇచ్చి ఉన్నారు కనుక కోర్టులో ఆ విషయం చెప్పకుండా దాచిపెట్టారు. ఈ సందర్భంగా హైకోర్టు సింగిల్ జడ్జి కాన్సెక్వెన్షియల్‌సీనియార్టీకి రూల్స్ లేనందువలన క్యాచప్ రూల్ ను అనుసరించాలని జడ్జిమెంట్ గౌరవనీయులైన శ్రీ జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు రిట్ పిటీషన్ నెం: 36273 ఆఫ్ 2017, తేదీ 19-2-2018లో ఇచ్చింది.

3.దీనిపైనా బాధిత ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు హైకోర్టులో అప్పీలు చేసి సదరు జీవో: 26 గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఇచ్చిన కేచప్ రూల్ ఇంప్లిమెంటేషన్ ఆర్డర్ ను కొట్టు వేస్తూ 01-10-2018న ఉత్తర్వులు ఇచ్చినారు.

గౌరవనీయులైన హైకోర్టు డివిజన్ బెంచ్ %ఔ్రా. 3చీశీ%36లోని గౌరవనీయ సింగిల్ జడ్జి %స్%: 19.02.2018 ఉత్తర్వులను పక్కన పెట్టి సాధారణ ఉత్తర్వులు %స్%:01.10.2018లో జారీ చేసిన %ఔూూ.చీశీం%.566 మరియు 587/2018ని అనుమతించింది. భారత సుప్రీం కోర్టులో, సివిల్ అప్పీలేట్ అధికార పరిధి

స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నం.30621 ఆఫ్ 2011, దానితోపాటు జర్నల్ సింగ్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంటేషన్ లో పాటించమని ఆదేశించినారు.

4.సదరు జడ్జిమెంట్ ను అనుసరించి గత మూడు సంవత్సరాల ముందు వరకు ప్రమోషన్లు సజావుగా ఇస్తూ ఉన్నారు. ఈ సందర్భంలో శ్రీ రమేష్ బాబు డిఈఓ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన 01-10-2018 జడ్జిమెంట్ను టిటిడి పాటించలేదని జర్నల్ సింగ్ కేసులోని మార్గదర్శకాలను పాటించడం లేదని తెలంగాణ హైకోర్టు నందు కంటెంప్ట్ ఆఫ్ కేసు వేసినారు.

5.ఈ కేసును సాకుగా చూపించి ప్రమోషన్లను నిలిపివేసినారు. కానీ జర్నల్ సింగ్ కేసు మార్గదర్శకాలు ప్రకారం ప్రభుత్వం ఉద్యోగాల్లో ఎస్సీ ఎస్టీల యొక్క ప్రాతినిధ్యం కేడర్ ను యూనిట్ గా తీసుకొని మాత్రమే లెక్కించాలి. కాని మొత్తం సర్వీసులు తీసుకోకూడదని నిబంధన విధించినారు. ఉదాహరణకు టీటీడీలో కూడా మొదటి నుంచి అదే పాటిస్తున్నారు. కాబట్టి కంటెంప్ట్ కు అవకాశం లేదు. కానీ హెచ్ఆర్ వింగ్ ఆవిధంగా కౌంటర్ వేయకుండా యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తమ సర్కులర్ 18-03- 2020లో ఎక్కడైనా ప్రామాణికంగా జీవోలు ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ఎడిక్వసి మించిపోయిన కూడా తిరిగి ఆర్ఓఆర్ ప్రకారం ప్రమోషన్ ఇచ్చినట్టు ఫిర్యాదులు ఉంటే 01-09-2011తర్వాత ఇచ్చిన ప్రమోషన్లు పరిశీలించవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.కానీ టీటీడీ నందు అన్ని ప్రమోషన్లు ఎడిక్వసి కచ్చితంగా పాటిస్తూ ఇచ్చి ఉన్నారు. ఎడిక్వసికి విరుద్ధంగా ఇచ్చినట్లు ఎటువంటి ఫిర్యాదులు లేవు. కానీ హెచ్ఆర్ వింగ్ సుబ్రహ్మణ్యం కేసును సాకుగా చూపించి ఏదైతే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసిన క్యాచప్ రూల్ను తిరిగి ఇంప్లిమెంట్ చేస్తున్నది. యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నది. ఆర్ఓఆర్ ఇన్ ప్రమోషన్స్ అనేది ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలసీ. కానీ సదరు పాలసీకి ప్రభుత్వం ఎటువంటి సవరణలు చేయలేదు. కాబట్టి టిటిడి ఎటువంటి చర్యలు చర్యలు తీసుకోవడానికి హక్కు లేదు.

6.ఆర్ఓఆర్ ఇన్ ప్రమోషన్స్ అనేది గవర్నమెంట్ పాలసీ. టిటిడి మొదటి నుండి ఫాలో అవుతున్నది. హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన కేచప్ రూల్ జడ్జిమెంట్ డివిజన్ బెంచ్ కొట్టేసింది. జర్నల్ సింగ్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి టిటిడిలో కూడా క్యాడర్ను యూనిట్ గా తీసుకొని ఎడిక్వసీని లెక్కిస్తున్నారు. కాబట్టి రమేష్ డివైఇఒ కంటెంట్ కేసులో ఎటువంటి కోర్టు ధిక్కరణ లేదు. ఆ విధంగా టీటీడీ కౌంటర్ వేయాలి. ఏపీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సర్కులర్ కూడా 1-9-2011 నుండి ఇచ్చిన ప్రమోషన్స్ లో ఎడిక్వసీ రీచ్ అయిపోయినా కూడా రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లు సీనియారిటీ ప్రకారం కాకుండా ఆర్ఓఆర్ లో భర్తీ చేసినట్టు ఏదైనా ఫిర్యాదు ఉంటే అటువంటి వాటిని పరిశీలన చేయమన్నారు. కానీ టీటీడీ నందు ఎడిక్వసీ రీచ్ అయిన సందర్భంలో ఏవైనా రిజర్వడ్ రోస్టర్ పాయింట్లు, సీనియార్టీ ప్రకారం కాకుండా ఆర్ఓఆర్ లో భర్తీ చేసినట్లు ఏవైనా ఫిర్యాదులు వుంటే అట్టి వాటిని పునఃపరిశీలన చేయనున్నారు. కానీ టీటీడీ నందు ఎడిక్వసీ వచ్చి రీచ్ అయిన సందర్భంలో ఏవైనా రిజర్వుడు రోస్టర్ పాయింట్లు ఉంటే వాటిని సీనియార్టీ ప్రకారమే భర్తీ చేస్తున్నారు. అటువంటి సందర్భంలో ఏ కేటగిరి ఎంప్లాయ్ అయినా సీనియార్టీ ప్రకారం పదోన్నతి పొందుతున్నారు. మరియు అటువంటి ఫిర్యాదులు కూడా ఇప్పుడు వరకు ఒక్కటి లేదు. కానీ హెచ్ఆర్ వింగ్ యజమాన్యాన్ని తప్పు పట్టిస్తూ హైకోర్టు డివిజన్ పెంచి కొట్టీ వేసిన కేచప్ రూల్ టీటీడీలో తిరిగి ఇంప్లిమెంట్స్ చేస్తున్నది. ఈ చర్యలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా ఎలిజిబుల్ ఎంప్లాయిస్ ప్రమోషన్లు ఇవ్వకుండా టీటీడీ యాజమాన్యాన్ని తప్పు దోవ పట్టిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ ప్రమోషన్స్ పాలసీకి విరుద్ధంగా టిటిడి నేరుగా ఎటువంటి చర్యలు తీసుకోజాలదు. కావున ఆపివేసిన ప్రమోషన్ వెంటనే ఇచ్చి యాజమాన్యాన్ని తప్పు పట్టించిన వారిని శాఖ పరంగా చర్యలు తీసుకోవాలి.

7.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర రవాణా శాఖలో కనీసం మెరిట్ కమ్ రోస్టర్ రిజిస్టర్ ను కూడా మెయింటైన్ చేయడం లేదు. కేవలం సీనియారిటీ ప్రాతిపదిక మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఒక జనరల్ కేటగిరీకి సంబంధించిన వ్యక్తి ట్రిబ్యునల్ లో వేసిన కేసును ఆధారంగా చేసుకుని దీన్ని అమలు చేస్తున్నారు గాని, హైకోర్టు 2019లో లేటెస్ట్ గా ఇచ్చిన తీర్పును అనుసరించి ఏ ఒక్క డిపార్ట్మెంట్ కూడా నడుచుకోవడం లేదు. కోర్టు తీర్పును కూడా ఖాతరు చేయకుండా ఆదిపత్య కులాల వారు షెడ్యూల్ కులాల, తెగల రాజ్యాంగ హక్కులను నిరాకరిస్తుంటే ప్రభుత్వాలు ధృఢ నిర్ణయంతో వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉండగా, మీనమేషాలు లెక్కిస్తూ జనరల్ కేటగిరి అభ్యర్థులకు ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. అదే ఇప్పుడు రాష్ట్రంలో మనువాద రాజ్యం చేస్తున్న దారుణమైన పాలన.

8.రాష్ట్రంలోని అన్ని డిపార్ట్మెంట్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు ఏకతాటిపై బయటకు వచ్చి, సామాజిక పోరాటాలు చేయకుండా ఎస్సీ, ఎస్టీ హక్కులు పరిరక్షింపబడవు. బాధితులకు రాజ్యాంగ హక్కులు నిరాకరించబడుతుంటే చోద్యం చూస్తున్నట్టు మనకెందుకులే అనుకుంటే మన పూర్వీకులు రక్తతర్పణం చేసి ఇచ్చిన హక్కులను మనం ముందు తరాలకు అందజేయక పోవడం మహా పాపం అవుతుంది. ఈ తీరును
మన బిడ్డలు మనలను క్షమించరు.
విద్యావంతులైన మనమే ఇంత నిర్లక్ష్యంగా మన హక్కుల పట్ల ప్రవర్తిస్తే ఇది అత్యంత సామాజిక ద్రోహపూరితమైన నేరము అవుతుంది. భవిష్యత్తులో మనందరం ఏకమై ఒక మహా ధర్నాకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘాలన్నీ ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



బేతాళ సుదర్శనం
9491556706


## జల్ జంగిల్ జమీన్



ఒక సతత హరిత వాస్తవం
అరణ్య రోదన నుంచి
మొలకెత్తిన జీవనాధార ప్రశ్న
జల్ జంగిల్ జమీన్
మనుగడ కోసం మనిషి చేసే
ఆకుపచ్చ పోరాటం ఇది
మరివాళ్ళకేమో,
కలవరపెట్టే నిషేధిత ప్రశ్నగా అర్థమైంది
నేనేం చేయను!
చెప్పలేని అసహాయ స్థితిలో
అతను ప్రశ్నను అక్కడ పెట్టి,
దాని మీద ముద్దు పెట్టి వెళ్ళాడు
నేనేమో ప్రశ్నను వదిలేసి
ముద్దు మాత్రం తీసుకుందామని
అతని కోసం కాచుకు కూర్చున్నాను
అతను ఎంతకూ రాలేదు
నా నిరీక్షణ ముద్దును మరింత
ప్రియం చేసింది
ఏం చేయాలో తెలీక-
ప్రశ్న కోసం చేతులు చాచాను
ముద్దును అల్లుకున్న ప్రశ్న
ప్రశ్నను అణచివేస్తూ ముళ్ళపొదలు
చేతులు గాయాల మయమైనాయి
ఖడ్గ చాలనం చేసినట్లయింది
గాయాల నా చేతులు చూసి,
చేతుల్లో ప్రశ్నను చూసి,
అడవి కన్నీళ్ళు పెట్టింది
తర్వాత తెలిసింది-
ప్రశ్నను మోసిన వాళ్లంతా
కల్లోల రాజకీయ సందర్భంలో
అనంత దుఃఖంగా మారిపోయారని
అయినా సరే,
ప్రశ్నను హత్తుకుంటున్నాను

మహెజబీన్

## మలి సంధ్య



రాయకతప్పని వాక్యాలు రాసే సమయం
వచ్చింది
వాలక తప్పని పొద్దుల్ని ఆలింగనం
చేసుకొమ్మని ఆహ్వానమందింది.
శుక్లాలు మింగుతున్న చూపులు
గత కాలపు వసంతాలను వెతుకుతున్నవి!
నదిగీతంలా సాగిన దారి
మసకబారుతున్నది
నాటుకున్న స్వప్నాలు మొలకెత్తి
మహావృక్షాలయ్యాయి
అవి పుష్పిస్తే పోగేసుకున్న పరిమళాలిపుడు
జ్ఞాపకాలయ్యాయి
వాటి స్పర్శలకు రెక్కలొచ్చి
ఎటో వెళ్లిపోయాయి
మట్టి వొట్టిగా మిగిలిపోయింది.
ఒంటరిపాట పాడే దిగులుపిట్టను
సేదదీర్చాల్సిన
కొమ్మఊయల చివరంటా విరిగింది
చిట్టిసెలయేళ్ళను భుజాలపై మోసిన
కొండవాలు మెల్లగా ఒరుగుతున్నది
ఎండినగుండె దాహంతో
కొట్టుకులాడుతున్నది
వెన్నెళ్ళు పంచిన ఆకాశం
క్రమంగా చీకట్ల స్వాధీనంలోకి వెళ్లి
తప్పిపోయిన నక్షత్రాలను వెతుకుతున్నది!
విరుగుతున్న ముగింపువాక్యాన్నెత్తుకొని
లాలిపాడాల్సిన చేతులెక్కడో
తప్పిపోయాయి
పోగేసుకున్న పద'బంధాలు'
పొరుగింట్లో దాకున్నాయి
చలనం కోల్పోతున్న చేతివేళ్ళ మధ్య
జీవితకలాన్ని అతికష్టంపై ఇముడ్చుకొని
ఆఖరిసారిగా ఒక వాక్యం
రాసిందా సంధ్య
'(అ)పుత్రస్య గతిర్నాస్తి'!

డి. నాగజ్యోతిశేఖర్

# పర్యావరణం మానవ మనుగడకు జీవనాడి: కలెక్టర్ పి. ప్రశాంతి



మొగల్తూరు, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :పర్యావరణం మానవ మనుగడకు జీవనాడి అని పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పేరుపాలెం బీచ్ ప్రాంతాన్ని పరిశుభ్రం చేసేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పేరుపాలెం బీచ్ ఒడ్డున పర్యావరణంపై తయారుచేసిన సందేశాత్మక సైతక శిల్పాన్ని కలెక్టర్ తిలకించారు. అనంతరం పర్యావరణానికి హాని కలిగించే చర్యలను చేయబోమని, పర్యావరణ సమతల్యతను కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక ప్రజల సహకారంతో లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ అనే ఒక క్యాంపెయిన్ ను ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పర్యావరణ సమతుల్యతను పెంపొందించి, పరిరక్షించుకోవడం ఈ భూమి మీద నివసిస్తున్న ప్రతి మానవుని బాధ్యతని ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్ వినియోగం బదులుగా సోలార్ వవరును ఉపయోగించుకోవడం, పెట్రోల్ వినియోగాన్ని తగ్గించుకోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించడం, వృధా చేయకుండా అవసరాల మేరకు విద్యుత్తును వినియోగించడం వంటి తదితర అంశాలపై ప్రజలు దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానాలను మార్చుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఉపయోగించిన ప్లాస్టిక్కును సక్రమంగా డిస్పోస్ చేయాలని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. పీల్చే గాలి, త్రాగే నీరు, పండించే పంట భూమి కలుషితమైతే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండదని మన భూమిని మనం కాపాడుకోకపోతే భూమి పైన నివసిస్తున్న ప్రతి జీవరాశిపైన వీటి ప్రభావం పడుతుందని ముఖ్యంగా మానవులే బాధింపబడతారని ఆమె వివరించారు. జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు భూమిని కాలుష్యం నుంచి కాపాడుకునేందుకు, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని కాలుష్యాన్ని తగ్గించుకోవాలిసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణాన్ని రక్షించుకొని భూమి మీద ఉన్న సకల జీవులను కాలుష్య కోరల నుంచి కాపాడుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ మాట్లాడుతూ సముద్ర తీరాన్ని సందర్శించినప్పుడు తీరం వెంబడి ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు కనిపించేవని వాటిని తొలగించి తీర ప్రాంతాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దాలని సంకల్పించడం జరిగిందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి



నూజివీడు, మే 05, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నూజివీడు పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి చారిత్రాత్మక చిహ్నమైన గుర్రం గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ నిషేధం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం- పచ్చని ప్రకృతిని ఆహ్వానిద్దాం"వంటి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించేందుకు కంకణబద్ధులై ముందడుగు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించటం పౌరులుగా బాధ్యతను గుర్తించాలన్నారు. అందులో భాగంగానే గుర్రం గేటు వద్ద మొక్కలను నాటి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ కందుల సత్యనారాయణ పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్న వారందరికీ పైడి అప్పారావు మర్చంట్ హాల్ నందు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, త్రివిధ విద్యాసంస్థల అధినేత సబ్బినేని శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, సచివాలయ శానిటరీ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండిఓ కార్యాలయ ఆవరణలో పర్యావరణ దినోత్సవం



నూజివీడు, మే 05, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణములో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. "ప్లాస్టిక్ నిషేధిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఎంపిడిఓ లియాకత్ అలీ ఖాన్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పరిరక్షించి ముందు తరాలకు అందించవలసిన బాధ్యతను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హరి గోపాల్ మాట్లాడుతూ పర్యావరణానికి, భూగర్భ జలానికి అత్యంత హానికారకంగా తయారైన క్యాట్ ఫిష్ ను ప్రభుత్వం అధికారికంగా ఏనాడో నిషేధించింది అని చెప్పారు. అయినా కూడా దొంగచాటుగా క్యాట్ ఫిష్ ను దొరకపుచ్చుకొని తినే ప్రయత్నం అందరం చేయబట్టే వాటి ధరలు పెరిగాయి, వాటి వలన పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని నిజాన్ని గుర్తించి, వాటి జోలికి వెళ్లవద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యే రీతిగా శ్రద్ధ శక్తులతో ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు, ఏపిఎం రాజశేఖర్, ఏపీవో సోమేశ్వరి, ఏవో బేబీ, సీనియర్ అసిస్టెంట్ సుష్మా, కె స్వప్న, అటవీ శాఖ, ఎండిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరువాక నిర్వహించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం



నరసాపురం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :తొలకరి తర్వాత వచ్చే ఏరువాక పూర్ణిమ అంటే రైతులకు పండుగలాంటిదని పాడిపంటలు వృద్ధి చెందాలని ఆశిస్తూ ప్రతి రైతు పంట పొలాలకు, వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి పండుగ జరుపుకునే ఏరువాక పూర్ణిమ రోజును నిర్వహించలేని దౌర్భాగ్య పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విమర్శించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రైతులకు సాగునీరు అందించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పంట కాలువలలో మురుగు, చెత్త పేరుకుపోయిందని దీనిపై నేటి వరకు ఏవిధమైన చర్యలు చేపట్టకుండా కాలువలకు నీరు వదిలినా పంట పొలాలకు నీరు అందని పరిస్థితి నెలకొందని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కాలువలలోని మురుగు, చెత్తను తొలగించి శుభ్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు. కాలువలలోని చెత్త, మురుగును తొలగించకపోవడంతో శివారు ప్రాంతాలలోని పంట పొలాలకు నీరు అందక పంటలు పండని పరిస్థితి నెలకొందని వరదల సమయంలో లాకుల వద్ద ఉన్న గేట్లకు మరమ్మత్తులు చేయకపోవడం వలన గృహాలు, పంట భూములు పూర్తిగా నీట మునిగి రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని వర్షాకాలం దగ్గర పడినా ఇప్పటివరకు లాకులకు గేట్లు బిగించలేదని దీనిపై ఎన్నిసార్లు చెప్పినా ఈప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షంలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పొన్నాల నాగబాబు, కొల్లు పెద్దిరాజు, అందే రామకృష్ణ, సంకు భాస్కర నాయుడు, షేక్ హుస్సేన్, గునిశెట్టి సత్యనారాయణ, మూస్కూడి రవి, మల్లాడి మూర్తి, బస్వాని నాగమణి, మేకా మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో నే ఫిర్యాది దారుల సమస్యలను పరిష్కరించాలి

**పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి.**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన లిజగన్నన్నకు చెబుదాంలి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపిఎస్ . ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 55 ఫిర్యాదులు అందాయి.నరసరావుపేట పట్టణానికి చెందిన ఒక వ్యక్తి తన వద్ద నుండి మరొక వ్యక్తి 70 వేల రూపాయలు 2018 వ సంవత్సరంలో అప్పుగా తీసుకొని ఇవ్వకుండా నోటు కాల పరిమితి అయిపోయే వరకు మభ్యపెట్టి ఇప్పుడు ఇవ్వను అని తిట్టి బెదిరిస్తున్నాడని, మా డబ్బులు మాకు ఇప్పించాలని స్పందన కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు. ఫిర్యాది కి చదువు లేకపోవడం వలన ఫిర్యాది అన్న ఫిర్యాది కి ఉన్న నివాస ఇల్లును ఆమె తదనంతరం అతని కొడుకు కి చెందే విధంగా ఫిర్యాది ని మోసం చేసి సంతకం చేయించుకుని ఇంటిలో నుండి బయటకు గెంటి వేశారని న్యాయం చేసి నా ఇల్లు నాకు ఇప్పించాలని స్పందన కార్యక్రమంలో ఎస్పీ గారికి ఫిర్యాదు చేసిన వైకుంఠపురం గ్రామం అమరావతి మండలం కి చెందిన ఒక మహిళ. ఫిర్యాది పత్తి వ్యాపారం చేస్తూ ధర్మవరం గ్రామం దుర్గి మండలం కి చెందిన వ్యక్తికి 15 మంది రైతుల దగ్గర నుండి సుమారు 42 లక్షల విలువ కలిగిన 700 క్వింటాల పత్తిని అమ్మగా అతను డబ్బులు ఇవ్వకుండా డబ్బు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని అతనిని పిలిపించి డబ్బులు ఇప్పించమని కారంపూడి మండలం కారంపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిర్యాదు.. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు. లిస్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన కాకుమాను శ్రీనివాసరావు (ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మరియు రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్) ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ , అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ మరియు ఇతర అధికారులు మరియు అన్నదాన కార్యక్రమము ఆర్గనైజర్స్ బచ్చు వెంకట సత్యనారాయణ స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, , ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , డీఎస్పీలు కె.వి మహేష్ , బి. ఆదినారాయణ , పల్లపు రాజు , రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టార్ కృష్ణకి ఉత్తమ ప్రశంసా పత్రం తో సత్కరించిన తిరుపతి డీప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మనేజర్ భాస్కరరెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి 4.5.23వ తేదీన పౌర్ణమి సంధర్భంగా మంగళం డిపో నుండి అరుణాచలం కు ఎక్కువ బస్సులు ఆపరేట్ చేయడమే కాకుండా అరుణాచలం వెళ్ళే ప్రయాణీకులకు ఉత్తమ సేవలు అందించి నందుకు గాను, మంగళం డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న అంబేడ్కర్ స్టార్ కృష్ణ కు ఈ రోజు అనగా 5.6.23వ తేదీన తిరుపతి డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీ భాస్కర్ రెడ్డి గారి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ప్రశంసా పత్రం రావడానికి అవకాశం కల్పించిన మంగళం డిపో మేనేజర్ శ్రీ జ్ఞాన భాస్కర్ గారికి, మరియు అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి నిర్మల గారికి ఈ సందర్భంగా స్టార్ కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి చేసి చూపిస్తున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. 12 లక్షల రూపాయలతో వానపల్లి విజయలక్ష్మి ఇంటి నుండి చెన్నూరి శివబ్రహ్మం ఇంటివరకు, నెల్లూరు సత్యనారాయణ ఇంటి నుండి శంక ప్రభాకర్ ఇంటి వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం 16 లక్షల రూపాయలతో కొవ్వాడ పుంత మెయిన్ రోడ్డు వినాయక నగర్ నుండి ప్రసన్న సతీష్ ఇంటి వరకు నూతనంగా నిర్మాణం చేసిన సిసి రోడ్ ను, 12 లక్షల రూపాయలతో బైపాస్ రోడ్ టెలిఫోన్ కాలనీ వద్దనుండి కొండేపూడి త్రిమూర్తులు ఇంటి వరకు, బైపాస్ రోడ్ టెలిఫోన్ కాలనీ వద్ద నుండి సయ్యద్ ఆయుబ్ ఇంటి వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అభివృద్ధిని కాగితాలలో చూపించడం లేదని చేసి చూపిస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకు వారి సూచనల మేరకు అభివృద్ధిని చేస్తున్నామని లక్ష్యం మేరకు భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నారని ఈ సందర్భంగా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడటం, జిల్లాకు భీమవరం కేంద్రంగా సాధించుకోవడం ప్రజల విజయమని ఈ సందర్భంగా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున, జిల్లా ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## వైసీపీ పాలనలో నరసరావుపేట నియోజకవర్గం సమస్యల వలయంగా మారిపోయింది

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్**
**డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): వైసీపీ పాలనలో నరసరావుపేట నియోజకవర్గం సమస్యల వలయంగా మారిపోయిందని,ఎమ్మెల్యే పబ్లిసిటి తప్ప ప్రజా సమస్యలు పట్టవా? అని నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు నిలదీశారు.నరసరావుపేటలో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు సమస్యల పై జాయింట్ కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు.అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఆదేశాలు కింది స్దాయి అధికారులు పాటించటం లేదని అన్నారు.నరసరావుపేట పట్టణంలో శానిటేషన్ సరిగా లేదని,26 వ వార్డు రాజగృహకల్ప దగ్గర అక్రమ కట్టడాలు నిర్మాణం జరుగుతున్నా అధికారులు చర్యలు చేపట్టడం లేదన్నారు.లింగంగుంట్లలో పీర్ల మాన్యంలో వైసీపీ జిల్లా కార్యాలయం నిర్మించడం ప్రభుత్వ ఆదేశాలు ఉల్లఘించడమేనన్నారు.పీర్ల మాన్యం భూమిలో నిర్మాణానికి అధికారులు ఎలా అనుమతిలిచ్చారని నిలదీశారు?.దీని పై నిజనిర్ధారణక కమీటీ వేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ములకలూరులో వితంతు మహిళకు మూడేళ్ల నుంచి పింఛన్ రావటం లేదని అధికారులు తక్షణమే స్పందించి ఫించన్ మంజూరు చేయాలని కోరారు.అకాల వర్షాలకు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలని డా.చదలవాడ కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతిరాల బాలు,బాషా,బంగారం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జయప్రదం చేయండి




విశాఖపట్నం ప్రజా పాలన ప్రతినిధి :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కోఆపరేషన్ మరియు ఫ్రెండ్షిప్ సంస్థ ప్రజలకు పిలుపునిచ్చింది. ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, అడవుల నరికివేత అరికట్టాలని, చెట్లను పెంచాలని కోరుతూ విశాఖ నగరంలోని జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద అవగాహన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇస్కాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ప్రొఫెసర్ బాలమోహన్ దాస్, రామ ప్రభు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచాన్ని ప్లాస్టిక్ మహమ్మారి కమ్మేస్తోందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో వివరించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన రానున్న రోజుల్లో ప్రపంచం ఎదుర్కోబోతున్న సవాళ్లను తెలియజేశారు.

# తెలంగాణలో 24 గంటల కరెంట్, కెసిఆర్ ఘనతే

**ఎమ్మెల్యే కాలే యాదయ్య.**



చేవెళ్ల,జూన్ 05, (ప్రజాపాలన):తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో గణనీయమైన విజయాలు సాధించామని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి కార్యక్రమాన్ని చేవెళ్ల మండల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ముందుగా విద్యుత్ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు విద్యుత్ విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పడిన తర్వాత కరెంట్ కష్టాలు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. గ్రామాలలో ఉదయం రెండు గంటలు సాయంత్రం మూడు గంటలు మాత్రమే కరెంటు ఉండేదని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా, వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ కోసం ఏటా 12 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తూ రైతుల సంక్షేమం కృషి చేస్తుందని చాటి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వెలుగులు విరజిమ్మే రాష్ట్రంగా అవతరించింది అన్నారు. రాష్ట్రంలో తలసరి విద్యుత్తు వినియోగంలో 1,100 యూనిట్ల నుంచి నేడు 2,140 యూనిట్లకు పెరిగిందని, తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోని అగ్ర భాగంలో తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు.మిషన్ కాకతీయ తో తెలంగాణలో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగిందని ఆ నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి 24గంటల విద్యుత్ ఎంతగానో దోహదపడుతుంది. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వాలని సీఎం స్వప్నాన్ని సహకారం చేయడానికి కృషి చేస్తున్న విద్యుత్ ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురయిన 600. మెగావాట్ల కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందన్నారూ. ఇలా అన్ని రకాలుగా విద్యుత్ రంగాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విద్యుత్ అధికారులు వివిధ శాఖల అధికారులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పిటిసిలు సర్పంచులు సీనియర్ నాయకులు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

**డిస్టిక్ సెషన్స్ జడ్జి ఎంవి రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 5 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ప్రాంగణంలో సోమవారం డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.వి రమేష్, జుడిసిన్ మెజిస్ట్రేట్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనము వృక్షాన్ని రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని, "వృక్షో రక్షితే రక్షితః" అనే నినాదంతో కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బోనగిరి సతీష్ బాబు, సీనియర్ న్యాయవాది టి సురేష్, నరహరి, అమృత్వాల్ గౌడ్, కిషోర్, న్యాయవాదుల గుమస్తా సంఘం అధ్యక్షులు చందు, కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రత్న రాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఎస్ఓ శ్రీనివాస్



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 5 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా విద్యాశాఖ క్వాలిటీ సెక్టోరల్ అధికారిగా ఉప్పులేటి శ్రీనివాస్ సోమవారం విధుల్లో చేరారు. జిల్లాలోని కౌటాల మండలం కన్నేపల్లి పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆయన ఎస్ ఓ గా నియమించబడ్డారు. డీఈవో పి అశోక్ ఆయనను విధుల్లో చేరుకున్నారు. జిల్లాలో గుణాత్మకమైన విద్యను అందించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం శ్రీనివాస్ కు కాల్వా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సత్తయ్య, భరత్, స్వర్ణలత, డీఎస్ ఓకే మధుకర్, ఉపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు, రమేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణలో విద్యుత్ విజయోత్సవాలు

**నిరంతర విద్యుత్తే తెలంగాణ ప్రగతికి సోపానం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 5 ప్రజా పాలన ప్రతినిధి :సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూర్ కళ్లెంజంగారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొనిఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర వెలుగుల పంట అని, నిరంతర కరెంటుతోనే తెలంగాణలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా 24గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన బీఆర్ఎస్ ప్రభుత్వమని, తెలంగాణ వస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరేసే పరిస్తితి వస్తుందని గత నాయకులు చేసిన హేళన మాటలను వమ్ము చేసిన నాయకుడు కేసీఆర్ అని, అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేసి చూపిస్తున్న దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. గతంలో 11సబ్ స్టేషన్లు ఉన్న మన నియోజకవర్గం ఇప్పుడు 33 సబ్ స్టేషన్లతో కళకళలాడుతుందని, ముఖ్యంగా రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చే దేశంలో ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని . ఆయన తెలిపారు. అబ్దుల్లాపూర్మెట్ మంచాల మండలం పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉందని నిరుద్యోగ సమస్య తీర్చే విధంగా చూస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా కొయ్యడా మంచాల్ మండలంలో 130 కె.వి విద్యుత్ తెచ్చి అందిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో ప్రజల కలలన్నీ అమలు చేసే విధంగా చూస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా రాబోయే రోజుల్లో నియోజవర్గానికి మంచి భవిష్యత్ ఉంటుందని అదేవిధంగా విద్యుత్ అధికారులకు విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. కళా బృందం వాళ్ళు పాటలతో సంస్కృత కార్యక్రమాలు తోటి అందర్నీ అలరించి అద్భుతమైన పాటలు పాడారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూనానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, ఇ డి యాదగిరి, యాచారం జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్, మంచాల ఎంపీపీ నర్మద లచ్చిరాం, పిఎసిఎస్ చైర్మన్లు బిట్ల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లు, చైర్పర్సన్లు ప్రభుత్వ అధికారులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ప్రజా ప్రతినిధులు కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను తొలగించే ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలి

**అడ పిహెచ్సిలో ఆశల ధర్నా**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 5 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆశా వర్కర్లను తొలగించడానికి ఎగ్జామ్స్ నిర్వహించాలని ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని, ఆశా వర్కర్స్ యూనియన్, సోమవారం ఆడ పీహెచ్ సి ఎదుట ధర్నా నిర్వహించి, మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ ఆశా వర్కర్లను తొలగించుటకు ఎగ్జామ్స్ నిర్వహించి, సర్టిఫికెట్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు. గత 35 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు గర్భిణీ బాలింతలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. కరోనా సమయములో ఆశా వర్కర్ల సేవలను గుర్తించి అవార్డులు ఇచ్చిన పాలకులే ఇప్పుడు తొలగించడానికి చేస్తున్న ప్రయత్నలను విరమించుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆశలకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ ప్రకటించాలని, 2021 జులై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఏరియర్స్ డబ్బులను చెల్లించాలని, ఆశా వర్కర్ల ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,అర్హులైన ఆశలకు ప్రమోషన్ కల్పించాలని, పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ ఆశలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వివిధ డిమాండ్లతో ధర్నా నిర్వహించి మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్స్ సుజాత, భారతి, సునీత, యశోద, అమృత, అరుణా, దేవికా, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలి

**డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్**




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 5 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరు పాత్ర దారులు కావాలని ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని రేంజ్ కార్యాలయం నుండి సబ్ జైలు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం పూర్తిగా కాలుష్యం అవుతుందన్నారు. దాన్ని తగ్గించడంలో ప్రతి వ్యక్తి ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. మానవ వనరుల కోసం ఎప్పుడైతే ప్రకృతిని నాశనం చేయడం ప్రారంభించామో అప్పుడే పతనం ప్రారంభమవుతుందన్నారు. చివరకు మానవ మనుగడే ప్రశ్నార్థకం అయ్యే దశకు చేరబోతుందన్నారు. పరిశ్రమల నుండి, వాహనాల నుండి, వచ్చే వ్యక్తాలు గాలిని, నీటిని భూమిని, అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవని తెలిపారు. మొక్కల వల్ల కావలసినంత ఆక్సిజన్ లభించడంతో పాటు పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రవీణ్ కుమార్, సరోజ రాణి, సెక్షన్ అధికారులు,బీట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం మాని పర్యావరణానికి తోడ్పడాలి

మంచిర్యాల టౌన్, జూన్ 05, ప్రజాపాలన: ప్లాస్టిక్ వినియోగం మాని పర్యావరణానికి తోడ్పడాలి బజార్ కు




బట్ట సంచులతోనే వెళ్లాలి అనిపర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనీలో పలువురు పర్యావరణ ప్రేమికులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బట్ట కాగితం ఉన్ని జనపనార సంచులు స్టీల్ పాత్రలు ప్రదర్శించారు ప్లాస్టిక్ భూతం బొమ్మను వీదుల్లో తిప్పుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసి పర్యావరణ కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యోగేశ్వర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐక్య రాజ్య సమితి బీట్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ నిషేధిద్దాం అనే సందేశంతో ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కలిగిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సమాజాన్ని చైతన్యం చేసేందుకు అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మడుపు రాంప్రకాష్ పర్యావరణ ప్రేమికులు వెన్నంపల్లి రవీందర్ దుర్గం రాజేశం గౌడ్ గజెల్లి వెంకటయ్య కట్ల భాగ్యలక్ష్మి వేముల సత్యనారాయణ సుశీల రాజేశ్వరి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం



బోనకల్ జూన్ 5 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని 15 గ్రామపంచాయతీ నందు సాగు నీటి దినోత్సవాన్ని, ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాలపై సోమవారంఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ నీటిపారుదల శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతిని రైతులకు, ప్రజలకు తెలియ చేయాలని సూచించారు. చెరువుల ద్వారా జరిగిన అభివృద్ధి, మిషన్ కాకతీయ ద్వారా గ్రామాల్లో పెరిగిన భూ గర్భ జల సంపద, పెరిగిన పంట విస్తీర్ణం, ఉత్పత్తి, తెలియ చేయాలని సూచించారు. నీటి లభ్యత, నిండు కుండలా వున్న చెరువుల ప్రాధాన్యత, యిలా అన్ని రకాల చెరువుల అభివృద్ధిపై రైతులకు, ప్రజలకు తెలియ చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ ఓ వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, బోనకల్ సర్పంచ్ భూక్య సైదా నాయక్, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, చిరునోమల సర్పంచ్ ములకారపు రవి, మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, రామాపురం ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, రావినూతల ఎంపిటిసి కందిమల్ల రాధ, ఇతర గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ విజయోత్సవ వేడుకలు



మధిర జూన్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మధిర నియోజకవర్గ స్థాయిలో సోమవారం విద్యుత్ శాఖ విజయోత్సవం వేడుకలను స్థానిక రెడ్డి గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాక ఆవిష్కరణ గాలించి తదుపరి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ తెలంగాణ జాతీయ గీతాలాపన చేశారు. గంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రగతిని తెలియజేస్తూ భారీ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీడియోలన ప్రదర్శించారు తదుపరి కార్యక్రమాలు అధ్యక్ష వహించిన ఖమ్మం సర్కిల్ డి ఏ టి సిహెచ్ బాబురావు రాష్ట్రంలోని విద్యుత్ ప్రగతిని నివేదించారు. తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగ దినోత్సవం సందర్భంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు 2014 లో తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్యుత్ సరఫరా విషయము లో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన దని దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తుందని కొనియాడారు.

## తెలంగాణ బీసీ జాగృతి పట్టణ కమిటీ కార్యవర్గం నియామకం



మంచిర్యాల టౌన్, జూన్ 05, ప్రజాపాలన: తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ ఆధ్వర్యం లో మంచిర్యాల పట్టణంలో జరిగిన తెలంగాణ బీసీ జాగృతి సమావేశంలో తెలంగాణ బీసీ జాగృతి పట్టణ కార్యవర్గన్ని నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా బీసీ వాదాన్ని వార్డు స్థాయి వరకు తీసుకువెళ్లాలని బీసీల సమస్యలపై నిరంతరం ప్రజల్లో ఉండాలని బీసీ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ బీసీ సమస్యలపై నిరంతరం పోరాడాలని బీసీ వాదాన్ని బలంగా వినిపించాలని కోరారు. అనంతరం పట్టణ కమిటీని ప్రకటించారు.తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోట్టాల మల్లేష్ ప్రధాన కార్యదర్శులుగా బొలిశెట్టి లక్ష్మణ్ జక్కుల రాజు కోశాధికారిగా సల్ల విజయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా చింతల మల్లేష్ బియ్యాల సత్తయ్య పెద్దపల్లి సూరన్న హిమ్మత్ సింగ్ మెంత్యాల సంతోష్ బిట్రగుంట రాంబాబు పట్టణ కార్యదర్శులుగా వెన్నంపల్లి రవి బద్ది శ్రీను అక్కెనపల్లి మధు జక్కం రవీందర్ సహాయ కార్యదర్శులుగా గుమ్ముల శీను నులిగొండ శ్రీనివాస్ ఎంబడి కిషన్ గడ్డం సుధాకర్ సంయుక్త కార్యదర్శులుగా బి శ్రీధర్ రాజు నిండు గోరి సంతోష్ కుమార్ రంగు అశోక్ కార్యనిర్వహక కార్యదర్శిగా వైద్య రవి కుడుక మోహన్ ప్రచార కార్యదర్శిగా కోటూరి కిరణ్ కీర్తి రవి కార్యవర్గ సభ్యులుగా రామగిరి సత్తయ్య బూర్ల జ్ఞాని గుమ్ముల సుదర్శన్ భాగ్య లక్ష్మణ్ గుర్రం కనకరాజు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి యువ జాగృతి అధ్యక్షులు మంచర్ల సదానందం బీసీ సీనియర్ నాయకులు కారుకూరి లక్ష్మణ్ ఏదునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, జూన్5 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పరిశీలించారు. డివిజన్లోని సాయి చిత్ర నగర్, రవీంద్ర నగర్లో పర్యటించి అక్కడ జరుగుతున్నటువంటి మంచినీటి పైపులైను పనులు మరియు రోడ్డు పనులు, సాయిచిత్ర నగర్లోని వరదనీటి కాలువ పరిశీలించారు. రానున్న వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ ఆసిఫ్ అలీ, జిహెచ్ఎంసి ఏఈ సాయి కిరణ్, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, వేములకొండ వెంకన్న గౌడ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యమ మల్లేష్



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 5 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ లోని కొంగర కలాన్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున మల్లన్న స్వామి కళ్యానోత్సవం లో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ . ఈ కార్యక్రమం లో డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కౌన్సిలర్ బర్ల మంగ జగదీష్, పిఎసిఎస్ డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి, ముచర్ల వెంకటేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

## కులదేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ పిసిసి మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల గ్రామంలో పెద్దమ్మ గంగాదేవి కళ్యాణ మహోత్సవం రంగాపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ నాగన్ పల్లి గ్రామంలో బీరప్ప స్వామి పండుగలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని మంచాల, రంగా పూర్, నాగన్ పల్లి గ్రామాలలో జరిగిన పండుగ కళ్యాణ మహోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లు స్వామి వారి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ని సన్మానించారు, ఈ కార్యక్రమంలో మంచాల సర్పంచ్ జగన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్ రెడ్డి, బుపతి గళ్ళ రాజు, నాయకులు హరికిషన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్లయ్య,నాయకులు యదయ్యా, శివ,సంతోష్,మహేష్, రంగాపూర్ సర్పంచ్ మమత అజయ్ బాస్, ఉప సర్పంచ్ జంగారెడ్డి, నాయకులు ప్రదీప్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాగన్ పల్లి సర్పంచ్ జగన్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్ రావు, కటమయ్య గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు నరసింహ, బీరప్ప మరియు గ్రామల ప్రజలు బంధుమిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓనీల అలంకరణ వేడుకకు హాజరైన కొండూరి సుధాకర్..



తల్లాడ, జూన్ 5 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల నరసింహారావు, అరుణ దంపతుల కుమార్తె అనుశ్రీ ఓణీల అలంకరణ వేడుక, అఖిల్ శ్రీ పంచకట్టు వేడుక సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గ నాయకులు కొండూరి సుధాకర్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు హాయిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా విజయబాబు, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, యల్లంకి వెంకటయ్య, గోవిందు నరసింహారావు, షేక్. యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగావిద్యుత్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలవిద్యుత్ ప్రగతి" కార్యక్రమం



మధిర జోన్ 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విద్యుత్ విషయంలో తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేసిన వారే నేడు శభాష్ కేసీఆర్అంటున్నారుప్రజలకు పరిశ్రమలకు రైతులకు నిరంతరం విద్యుత్తును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవిద్యుత్ అధికారుల, ఉద్యోగుల, సిబ్బంది చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మధిర రెడ్డి గార్డెన్స్ నందు మధిర శాసనసభ నియోజకవర్గ విద్యుత్ విజయోత్సవాల సంబరాల్లో భాగంగా లివిద్యుత్ ప్రగతిలి కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సమస్యలు పరిష్కరించబడ్డాయి . రాష్ట్రం ఏర్పడిన తర్వాత చీకటిలో నుండి వెలుగులోకి అడుగుపెట్టిందని, ఎస్సీ ఎస్టీ బీసీ కుల వృత్తులకు అవసరమైన విద్యుత్తును అందిస్తుంది. 50 సంవత్సరాల పాలన కాలంలో పాలించిన పాలకులు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేస్తే తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రానికి 24 గంటల కరెంటును అందించడం ద్వారా ప్రగతికి నిదర్శనమని, రైతన్నలకు ఉచిత విద్యుత్తును అందించి రైతుల ప్రగతికి సీఎం చేశారని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళి,మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి ,మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్, ఎంపీపీ లలిత, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, ఎర్రుపాలెం ఎంపీపీ దేవరకొండ శిరీష, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, నియోజకవర్గస్థాయి, మండల ,గ్రామనాయకులు, విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు, నియోజకవర్గంలోని ఏవిధ గ్రామాల సర్పంచులు జడ్పిటిసిలు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

## దళిత బంధు, సామాజిక భవనం కేటాయింపులో మాలలకు అన్యాయం: మాల ప్రజా సంఘాల జేఏసీ



హైదరాబాద్ 5 జూన్ ప్రజాపాలన: మాల సామాజిక భవనం నిర్మాణం కోసం ప్రెస్ మీట్ చేసిన మాల సంఘాలు జెఎసి. హైదరాబాద్ నగరంలో మాలలకు మాల సామాజిక భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు విడుదల చేయాలని సోమాజిగూడ ప్రెస్ మీట్ లో జెఎసి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. రెండవ విడత దళిత బంధు లో మాలలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని డిమాండు చేశారు . మాల ప్రజా సంఘాల జేఏసీ జూన్ 5 సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్. మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, భాను ప్రకాష్, పేరోజీ మహేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జెఏసి చైర్మన్ జి.చెన్నయ్య మాట్లాడుతూ..."తెలంగాణ ఉద్యమంలో మాల సామాజిక వర్గానికి చెందిన మేధావులు, విద్యార్థులు, యువత, కవులు, కళాకారులు, రచయితలు, రాజకీయ నాయకులు ముందు వరుసలో నిలబడి పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడతున్న మాలలకు హైదరాబాదు నగరంలో మాల సామాజిక భవనానికి తక్షణమే రెండెకరాల స్థలం, సరిపడా నిధులు విడుదల చేసి భవన నిర్మాణం పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు మొదటి విడతలో మాలలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. జనాభాలో 7 శాతం ఉన్న మాలలకు 1 శాతం కూడా దళిత బంధు కేటాయించ లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రెండవ విడత దళిత బంధు లో మాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రెండవ విడత దళిత బంధు కార్యక్రమంలో లో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా నియోజకవర్గ శాసనసభ్యులను కోరారు. మాల సామాజిక భవన్ సాధన కోసం, దళిత బంధు లో తగిన ప్రాధాన్యత కోసం ఈనెల 8న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మాలల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాలల సత్తా చాటుతాం అని అన్నారు. ఈ సమావేశంలో మన్నే శ్రీధర్ రావు,మేక వెంకన్న, జంగా శ్రీనివాస్, కోతి ఇందిరా,బంగి ఆనంద్ రావు,గాజుల నాగరాజు, భైండ్ల శ్రీనివాస్, శశి కాంత్, శివ కుమార్, రామాంజనేయులు, రాకేష్, బాపనపల్లి ప్రమోద్,గోకుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ సంధ్యారాణి కలిసి వినపత్రం అందజేసిన సీపీఎం ప్రజాసంఘాల నాయకులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 5 ప్రజాపాలన ప్రతినిధి: హయత్ నగర్ మండలంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని, రెవిన్యూ అధికారుల అవినీతిని అరికట్టాలని, దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ సంధ్యారాణికి మేమో రాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు , పారంద స్వామి, సిపిఎం జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ లు మాట్లాడుతూ, హయత్ నగర్ మండలంలో జీవో నెంబర్, 58,59,118 ఆధారం చేసుకుని రియల్ ఎస్టేట్ మాఫియా, రెవిన్యూ అధికారులు కుమ్మక్కై మండలంలో 70 ఎకరాలు దాదాపు 300 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను, కబ్జా చేసి దొంగ నోటరీ డాక్యుమెంట్ సృష్టించి రెగ్యులరైజేషన్ కోసం, ఆన్లైన్ దరఖాస్తులు పెట్టికున్నారు. రెవెన్యూ అధికారులు, ఒక్క డాక్యుమెంట్ దారుల దగ్గర, రెండు లక్షల నుండి 5 లక్షల వరకు డిమాండ్ చేస్తూ తీసుకుంటున్నారు. ఎవరైనా డబ్బులు ఇవ్వకపోతే వారి ఇళ్ళలను కూల్చివేసి భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. సాహెబ్ నగర్ కలాన్ సర్వేనెంబర్ 71/1 లో రెవెన్యూ అధికారులే 11 ఇల్లు కట్టుకున్నారని భారీ ప్రచారంలో ఉంది. సర్వేనెంబర్, 71/2,71/3 భూమిలో 118 జీవోను ఆధారం చేసుకుని, సర్వేనెంబర్ 71/1 బదులు, సర్వేనెంబర్ 71/2,71/3తో వస్పరి జంగయ్య పేరుతో దొంగ నోటరీ సర్టిఫికెట్లు సృష్టించి, ఇల్లు కట్టుకొని ఆన్లైన్ దరఖాస్తు పెట్టుకున్నారు, దాదాపుగా 5 ఎకరాలు ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు అమ్ముకుంటున్నారు, బాగ్ హయత్ నగర్, సర్వేనెంబర్ 207 లో ప్రభుత్వ భూమి 15 ఎకరాలు, గతంలోనే అసైన్మెంట్ దారుల నుండి పిఓపి కింద ఈ భూమిని ప్రభుత్వం తీసుకుంది. అట్టి భూమిలో ప్రస్తుతం, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేస్తున్న, రెవెన్యూ అధికారులు ఇది ఖరీదైన భూమి కాబట్టి ఒక్క ఫ్లాట్ దారులు దగ్గర మూడు లక్షల నుండి 5 లక్షల రూపాయలు ఇచ్చిన వారికే రెగ్యులరైజేషన్ చేస్తామని, ఎవరైనా డబ్బులు ఇవ్వకపోతే వారి దగ్గరికి వెళ్లి వారి నిర్మాణాలను కూ ల్చివేసి, అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు, హయత్ నగర్ మండలంలో ఈ జీవో లా పేరుతో ప్రభుత్వ భూమి అంటూ లేకుండా, రెవిన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తో పాటు కుమ్మక్కై విచ్చలవిడిగా లక్షల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను, కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకుంటున్నారు. కావున సాహెబ్ నగర్ కలాన్, సర్వే నెంబర్ 71/2,71/3 లో జీవో నెంబర్ 118 పేరుతో పెట్టుకుంటున్న ఆన్లైన్ దరఖాస్తులను, పరిశీలించి, ఆ భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూమిని బయటికి తీసేంతవరకు వారి రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ప్రజా ఉద్యమాలు చేసి దీనికి కారణమైన అధికారులను సస్పెండ్ చేసేంతవరకు ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కనకయ్య, ప్రభాకర్, దళిత నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు బోడ శ్రావణ్ కుమార్, చుక్క రవి, గుండె శివకుమార్, రసూల్, గూడ సోమయ్య, అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ని సద్వినియోగం చేసుకోండి

### మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



మధిర జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలో సోమవారం 16వ వార్డు నందు"కంటి వెలుగు" కార్యక్రమమును మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , కమిషనర్ రమాదేవి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు,నాయకులు హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీలుగులు, పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ



మధిర జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని దెందుకూరు సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జీలుగులు, రైతులకు సబ్సిడీలో దెందుకూరు సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల వారికి జీలుగులు పంపిణీ చేయడం జరుగుతున్నదికావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో నెలకుదిటి వెంకటేశ్వరావు సొసైటీ డైరెక్టర్లు ఏఈఓ ప్రవళిక, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నడం జరిగినది.

## మధిర కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన సివిల్ జడ్జి



మధిర జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మధిర కోర్టు ప్రాంగణంలో మధిర కోర్టు అదన్నపు జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక రెడ్డి కోర్టు ఆవరణలో మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతౌల్యానికి చెట్లు ఎంతో మేలు చేస్తాయని , ప్రతి ఒక్కరూ చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని స తెలియజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు తో పాటు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, టి వెంకట్రావు , జే రమేష్, జి. శ్రీనివాసరావు, నెల్లూరు రవి ,ఎస్. మోహన్ దాస్ తదితర న్యాయవాదులతో పాటు కోర్టు సూపర్డెంటెంట్ ఎస్. .అనిషా, ఎస్ గోపాలకృష్ణ ,సిబ్బంది శరత్, భావన ,షహీన్, అంత శర్మ, సుజాతతదితరులు పాల్గొన్నారు.

## మధిరలో సైకో హల్ చల్



మధిర జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణంలోవెంకటేశ్వర స్వామి గుడి వద్ద ఒక గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి దారిన వెళ్లే వ్యక్తులపై తిరగబడుతూ కర్రతో దాడులకు ప్రయత్నిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉండగా దగ్గరలోని స్థానికులు పోలీసు వారికి తెలియజేయగా బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ వెంటనే స్పందించి ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ దోర్నాల జ్యోతి, రామకృష్ణ సహాయంతో అతనిని తరలించడం జరిగింది.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వెంటనే స్పందించిన పోలీసువారికి మరియు అతి చాకచక్యంగా వ్యవహరించి మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని పట్టుకున్న ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్లోబల్ బ్యూటీతో ఎన్టీఆర్ రొమాన్స్



కొంత కాలంగా హిట్లు మీద హిట్లు కొడుతూ జెట్ స్పీడుతో దూసుకుపోతోన్నాడు టాలీవుడ్ బడా హీరో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్. ఈ జోష్లోనే ఇప్పుడు అతడు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ డైరెక్షన్లో 'దేవర' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇలా దీన్ని ఈ సెప్టెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్లాన్ చేసుకున్నారు. 'దేవర' మూవీతో పాటే జూనియర్ ఎన్టీఆర్ తన 31వ సినిమాను కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్నట్లు అనౌన్స్ చేశాడు. క్రేజీ కాంబోలో రాబోతున్న ఈ చిత్రాన్ని హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కించబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన రెగ్యూలర్ షూటింగ్ ఈ ఏడాదిలోనే ప్రారంభం అవుతుందని అనుకున్నా.. ఇది వచ్చే ఏడాది మొదలవుతుందట. ఫుల్ లెంగ్త్ యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతున్న ఈ చిత్రంలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు అన్న దానిపై చాలా కాలంగా ఎన్నో రకాల ప్రచారాలు జరుగుతోన్నాయి. ఈ క్రమంలోనే శ్రద్ధా కపూర్ ఆలియా భట్ మృణాల్ ఠాకూర్ శ్రీనిధి శెట్టి దీపిక పదుకొనె వంటి ఎంతో మంది హీరోయిన్ల పేర్లు కూడా తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో రాబోతున్న సినిమాలో హీరోయిన్ గురించి తాజాగా మరో న్యూస్ బయటకు వచ్చింది. దీని ప్రకారం.. ఇందులో గ్లోబల్ స్టార్గా పేరొందిన ప్రియాంక చోప్రా హీరోయిన్గా నటిస్తుందట. ఇప్పటికే ఆమెకు ప్రశాంత్ నీల్ స్టోరీని కూడా వినిపించాడని బీ టౌన్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ.. ఈ కాంబో సెట్ అయితే మాత్రం సెన్సేషన్ అవుతుందని చెప్పొచ్చు. ఇదిలా ఉండగా.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కించే ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నందమూరి తారక రామారావు ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించబోతున్నారు. దీనికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తారని తెలిసింది. ఇందులో ఓ బాలీవుడ్ స్టార్ హీరో కూడా భాగం అయ్యే ఛాన్స్ ఉందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది.

## విశాల్ తో ప్రభాస్ డైరెక్టర్ ?



ప్రభాస్ తో రాధే శ్యామ్ తీసిన డైరెక్టర్ రాధాకృష్ణ కుమార్ తమిళ యాక్షన్ హీరో విశాల్ తో ఓ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా విశాల్ కి రాధాకృష్ణ కుమార్ ఓ కథ చెప్పాడని, విశాల్ కూడా ఆ కథకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చాడని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఈ రూమర్స్ లో వాస్తవం ఎంత ఉందనేది ఇంకా క్లారిటీ లేదు. కాకపోతే, నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, విశాల్ హీరోగా ఒక సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారట. డైరెక్టర్ రాధాకృష్ణ కుమార్ ను – విశాల్ ను కలిపింది యూవీ క్రియేషన్స్ అని టాక్ నడుస్తోంది. మరి విశాల్ ఇమేజ్ కోసం రాధాకృష్ణ కుమార్ ఎలాంటి కథ రాశాడో చూడాలి. నిజానికి రాధాకృష్ణ కుమార్, శివ కార్తీకేయన్ తో సినిమా చేయబోతున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే, తాజాగా విశాల్ పేరు వినిపిస్తోంది. విశాల్ అయితేనే తాను రాసుకున్న కథకు పూర్తి న్యాయం జరుగుతుందని రాధాకృష్ణ కుమార్ ఫీల్ అయ్యాడు. విశాల్ తన కొత్త ప్రాజెక్టు పూర్తి కాగానే ఈ సినిమా స్టార్ట్ చేస్తాడట.

## మరోసారి మాధవన్ తో నటించనున్న బాలీవుడ్ బ్యూటీ!




బాలీవుడ్ నటి కంగనా రనౌత్ మరొకసారి మాధవన్ తో స్క్రీన్ ను షేర్ చేసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తను వెడ్స్ మను చిత్రం తో సూపర్ సక్సెస్ గా ఈ జంట నిలిచింది. అయితే దాని సీక్వెల్ కోసం మరోసారి వీరిద్దరూ కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. తాజా సంచలనం ప్రకారం, ఈ ప్రాజెక్ట్కి ప్రఖ్యాత ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ట్రైడెంట్ ఆర్ట్స్ నిర్మాణం వహించనుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం, కంగనా తన రాబోయే తమిళ చిత్రం చంద్రముఖి 2 షూటింగ్లో బిజిగా ఉంది. ఆమె మరో చిత్రం ఎమర్జెన్సీ చిత్రీకరణను పూర్తి చేసి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మరోవైపు, మాధవన్ తన స్పోర్ట్స్ డ్రామా టెస్ట్ షూటింగ్లో బిజీగా ఉన్నాడు.

# '96' డైరెక్టర్ తో స్టార్ హీరో!



కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో దూసుకుపోతున్నాడు. ఇటీవలే రిలీజ్ అయిన 'పొన్నియన్ సెల్వన్' రెండవ భాగంతోనూ భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. మణిరత్నంతో చేసిన గత ప్రయత్నాలు నిరాశపరిచినప్పటికీ 'పొన్నియన్ సెల్వన్' సక్సెస్ అన్నింటిని తుడిచిపెట్టేసింది. ఇక కార్తీ కమిట్ మెంట్ల విషయంలో ఎలా ఉంటాడో? చెప్పాల్సిన పనిలేదు. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే రెండు..మూడు సినిమాలు లైన్ లో పెట్టేస్తాడు. సెట్స్ లో ఉన్న సినిమా రిలీజ్ కాగానే కొత్త ప్రాజెక్ట్ ని వెంటనే పట్టాలెక్కించడం అతడి స్టైల్. ప్రస్తుతం 'జపాన్' షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఇది డిఫరెంట్ జానర్ సినిమా. టైటిల్ తోనే క్యూరియా సిటీ రెట్టింపు అవుతుంది. జపాన్ ఎలా ఉండబోతుంది అన్న ఆసక్తి అభిమానుల్లో అంతకంతకు పెరిగిపోతుంది. ప్రస్తుతం చెన్నైలో తుది దశ చిత్రీకరణలో ఉంది. అన్ని పనులు పూర్తిచేసి దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది ప్లాన్. ఈ నేపథ్యంలో కొత్త ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. '96' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరిచింనట్లు సమాచారం. ఇది కార్తీకి 27వ సినిమా. ఇదీ ప్రేమ్ కుమార్ మార్క్ లవ్ స్టోరీ అట. ఇన్నో వేటివ్ గా ఉంటుందని తెలుస్తుంది. ఇందులో అరవింద్ స్వామి ప్రతి నాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఫ్యామిలీ అంశాలకు పెద్ద పీట వేస్తున్నారుట. ఓ వైపు లవ్ స్టోరీ చెబుతూనే ఫ్యామిలీ చుట్టూ కథ నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. జపాన్ తర్వాత కార్తీ పాల్గొన బోయే షూటింగ్ ఇదే నని తెలుస్తోంది. ఇక ఈ సినిమాని సూర్య నిర్మించడం విశేషం. ఆయన సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ పరంగానూ కాస్త హైగానే ఉంటుందట కథ. షూటింగ్ ఎక్కువ భాగం విదేశాల్లో ఉంటుందిట. స్టోరీ డిమాండ్ మేరకు ప్రధాన భాగమంతా అక్కడే ఉంటుందని తెలుస్తుంది. సాధారణంగా తమిళ కథల షూటింగ్ అంతా స్థానికంగానే జరుగుతుంది. పాటలు... కీలక సన్నివేశాలకు మాత్రమే విదేశాలకు వెళ్తుంటారు. అయితే ఇప్పుడా ట్రెండ్ అక్కడా మారుతుంది.

# విజయ్ - సమంత.. మరో స్టార్ హీరోయిన్?



వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న టాలీవుడ్ క్రేజీ హీరో విజయ్ దేవరకొండ.. ఈ సారి ఎలాగైనా బిగ్ సక్సెస్ను సొంతం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్నాడు. ఇందులో భాగంగానే ప్రస్తుతం అతడు 'ఖుషి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఫ్యామిలీ అండ్ లవ్ స్టోరీల డైరెక్టర్గా పేరొందిన శివ నిర్వాణ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో సమంత రూత్ ప్రభు హీరోయిన్గా నటిస్తోంది. ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్టైనర్గా రాబోతున్న 'ఖుషి' మూవీకి సంబంధించిన షూటింగ్ ఎప్పుడో ప్రారంభం అయింది. కానీ మధ్యలో సమంతకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో పాటు కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్రీకరణ సజావుగా సాగలేదు. అయితే ఇప్పుడు మాత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇలా మరికొద్ది రోజుల్లోనే దీన్ని పూర్తి చేసేలా ప్లాన్లు చేస్తున్నారు. క్రేజీ కాంబినేషన్లో రూపొందుతోన్న 'ఖుషి' మూవీలో పలు ఇండస్ట్రీలకు చెందిన ఎంతో మంది నటీనటులు భాగం అయ్యారని ప్రచారం జరుగుతోంది. అంతేకాదు ఈ చిత్రం సమంత రూత్ ప్రభు తల్లిగా సీనియర్ హీరోయిన్ టబు నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు ఇందులో మరో స్టార్ హీరోయిన్ కూడా కీలక పాత్రను చేస్తుందని తాజాగా ఓ న్యూస్ లీకైంది. ఫిలిం నగర్ ఏరియాలో వైరల్ అవుతోన్న సమాచారం ప్రకారం.. 'ఖుషి' మూవీలో టాలీవుడ్ లోని మరో స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందట. ఆమె విజయ్ దేవరకొండకు గర్ల్ఫ్రెండ్ గా ఓ గెస్ట్ రోల్ చేస్తున్నట్లు తెలిసింది. ఫ్లాష్ బ్యాక్లో వచ్చే ఈ పాత్ర ఎంతో ఎఫెక్టివ్గా.. సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని అంటున్నారు. అందుకే ఈ రోల్ను ఎవరు చేస్తారు అన్నది సీక్రెట్గా ఉంచారని సమాచారం. 'ఖుషి' మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై నవీన్ యేర్నేని రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఇందులో జయరాం సచిన్ ఖేడేకర్ మురళీ శర్మ లక్ష్మీ అలీ రోహిణి వెన్నెల కిషోర్ రాహుల్ రామకృష్ణ శ్రీకాంత్ అయ్యంగార్ శరణ్య తదితరులు నటిస్తున్నారు. ఈ మూవీని సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు. ఇటీవలే విడుదలైన ఈ మూవీలోని పాట హిట్ అయింది.

## డిజిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన "మెన్ టూ"




కొన్ని వారాల క్రితం తెలుగులో వచ్చిన మెన్ టూ సినిమా థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను అలరించలేకపోయింది. ఈ చిత్రంలో నరేష్ అగస్త్య, కౌశిక్ ఘంటసాల, మౌర్య సిద్ధవరం ప్రధాన పాత్రలు పోషించారు. తాజా అప్డేట్ ఏమిటంటే, సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకి రానుంది. డిజిటల్ ప్రీమియర్ తేదీని ఓటిటి ప్లాట్ ఫారం లాక్ చేసింది. జూన్ 9, 2023న ఆహా ప్లాట్ఫారమ్లో ప్రీమియర్ చేయబడుతుంది. ఆహా అధికారికంగా సోషల్ మీడియాలో ప్రకటించింది. శ్రీకాంత్ జి రెడ్డి దర్శకత్వంలో బ్రహ్మాజీ కీలక పాత్ర పోషించగా, హర్ష చెముడు, సుదర్శన్, రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మౌర్య సిద్ధవరం, తన ప్రొడక్షన్ బ్యానర్ లాంతర్ క్రియేటివ్ వర్క్స్పై ఈ చిత్రాన్ని నిర్మించారు. దీనికి సంగీతం ఎలిషా ప్రవీణ్ మరియు నేపథ్య సంగీతం ఓషో వెంకట్ అందించారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989